10



# అడవికి రక్షణ



అడవుల్లో అగ్గి ఆర్పేందుకు శాటిలైట్ సాయం

ప్రభాత సమాచారం
https: epaper.prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ మంగళవారం | 25 ఫిబ్రవరి 2025 | ■ 14 పేజీలు

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

■ కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీఆర్ఎస్, బీజేపీ కుట్ర ■ బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదు ■ బీజేపీని బొంద పెట్టాలి
■ కేసీఆర్, కేటీఆర్, హరీశ్, కవిత ఎవరికి ఓటేస్తారో చెప్పాలి ■ అన్నంలో ఉప్పు పోసేందుకు బీజేపీ యత్నం
■ బండి సంజయ్‌వి వీధి నాటకాలు ■ మెట్రో, రింగ్ రోడ్డు పనులకు కిషన్ రెడ్డి పడ్డుతున్నారని ధ్వజం
■ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకనుగుణంగా పాలన ■ ఇందిరమ్మ సర్కారు రాగానే 55వేల ఉద్యోగాలిచ్చాం
■ ప్రజాపాలనలో పేదలకు మేలు ■ పోటీ చేయని పార్టీకి కాంగ్రెస్‌ను విమర్శించే హక్కు లేదు
■ మంచిర్యాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచార సభలో సీఎం రేవంత్ రెడ్డి ■ నరేందర్ రెడ్డిని గెలిపంచాలని విజ్ఞప్తి

'లోక్ సభ ఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోయి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టలేని బీఆర్ఎస్ రాష్ట్రంలో ఉప ఎన్నికలొస్తే గెలుస్తుందట. అధికారంలో ఉన్న పదేళ్లలో చాలామంది ఎమ్మెల్యేలను చేర్చుకోవడంతో పాటు కాంగ్రెస్ నుంచి గెలిచిన సబితకు, టీడీపీ నుంచి గెలిచిన తలసాని శ్రీనివాస్‌కు మంత్రి పదవులిచ్చినప్పుడు రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయి? బీఆర్ఎస్ గతమే.. భవిష్యత్తు లేదు. పట్టభద్రుల ఎన్నికల్లో బీజేపీని బొంద పెడితేనే.. తెలంగాణ ప్రాజెక్టులకు నిధులు వస్తాయి. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఆ పార్టీకి చిత్తశుద్ధి లేదు. కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించడంటున్న పట్టభద్రులైన కేసీఆర్, కేటీఆర్, హరీశ్వు, కవిత తాము ఎవరికి ఓటేస్తారో పట్టభద్రులకు సమాధానం చెప్పాలి' అని ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. సోమవారం మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం, సంకల్ప సభల్లో ఆయన మాట్లాడారు.



# బీజేపీ, బీఆర్ఎస్‌ది.. చీకటి ఒప్పందం



7



## మెరుగైన వైద్య సేవలు అందించాలి

మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

## రూ.18 లక్షలు సీజ్

గంజాల్ టోల్ ప్లాజా వద్ద పట్టుబడ్డ నగదు



14

## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

■ సేవాలాల్ జీవితచరిత్ర ఆచరణీయం ■ కలెక్టర్ రాజార్షి షా
■ పాల్గొన్న ఎంపీ నగేష్, ఎమ్మెల్యేలు శంకర్, అనిల్ జాదవ్

## ముక్కంటిని స్వయంగా అభిషేకిస్తున్న గంగమ్మ

### రెండు వేల సంవత్సరాల నాటి బుగ్గ ఆలయం



గంగను సిగలో బంధించిన గౌరీపతిని... ఆ ఆలయంలో స్వయంగా గంగామాత అభిషేకిస్తూ ఉంటుంది. రుతువులు మారినా.. కాలాలు కరుగుతున్నా.. నీలకంఠుని సేవలో లీలమై ఉంటుంది. ఎన్నో ఏళ్లుగా శివలింగాన్ని ఏకధారగా అభిషేకిస్తూ.. ఉమాపతి సమేతంగా భక్తులకు అనుగ్రహిస్తూ ఉంటోంది. ఈ సుమనోహర దృశ్యం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాలలో కొలువై ఉన్న బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో దర్శనమిస్తోంది.

11



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ)మండలంలోని పంగిడి గ్రామంలో సోమవారం జరిగిన కుమ్రం భీం మనువడు కుమ్రం సోనేరావు కూతురు వనిత వివాహానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హాజరై నూతన వధు-వరులను ఆశీర్వదించారు.




# ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బందికి అవగాహన ఉండాలి

■ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ■ ఎన్నికల నిర్వహణలో శిక్షణ ముఖ్యమైనది
■ పోలింగ్ సిబ్బంది శిక్షణ తరగతులు ■ బాధ్యతాయుతంగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలి



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
భారత ఎన్నికల సంఘం మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల సందర్భంగా పోలింగ్ సిబ్బందికి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన మైక్రో అబ్జర్వర్స్ శిక్షణ తరగతులను సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెండవ విడత శిక్షణ, కలెక్టరేట్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకుంటున్న తీరును, మైక్రో ఆబ్సార్వర్ శిక్షణ తరగతులలో పాల్గొని భారత ఎన్నికల సంఘం మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల,ఉపాధ్యాయ నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల సందర్భంగా పోలింగ్ సిబ్బందికి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన రెండవ విడత శిక్షణా తరగతుల కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో కూడిన పట్టభద్రుల, ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27 న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. 27 వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26 వ తేదీన ఉదయం 8.00 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్ట్ లో పొందుపర్చబడిన మెటీరియల్ మొత్తం సరి చూసుకోవాలని ఆన్నారు. అధికారఎన్నికల కమిషన్ మార్గదర్శకాల నియమ నిబంధనలను పాటిస్తూ, బాధ్యతాయుతంగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పి.ఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు.ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్స్ ఎలా వినియోగించాలో వివరించారు. అనంతరం సాయంత్రం అబ్జర్వర్ల శిక్షణ తరగతులలో ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర చాలా కీలకమని, మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల నియమనిబంధనలు సూచనలను తప్పకుండా పాటించాలన్నారు. ఈనెల 27న జిల్లాలో జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియను సజావుగా ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా, ఎన్నికల నిర్వహణలో కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహించాలని, నివేదికలను త్వరగా అందజేయాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్లలో తమ పాత్ర ఏమిటో స్పష్టంగా తెలుసుకుని ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. జిల్లాలో 28 మంది మైక్రో అబ్జర్లర్లను నియమించడం జరిగిందన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అంతకుముందు కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్ ఓటర్స్ పోస్టల్ బ్యాలెట్ లో 96 మంది లో 62 మంది సోమవారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు, ఏ.పీ.ఓ లు అబ్జర్వర్లకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్లు రాజేశ్వర్, జగన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, శ్రీనివాస్, రామిరెడ్డి పాల్గొన్నారు.

---

## ప్రతి మహిళ ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని,అందుకు తప్పనిసరిగా, బాధ్యతగా డబ్బును పొదుపు చేసి ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఆర్బీఐ వారి వారోత్సవాల్లో భాగంగా ఆర్థిక క్రమశిక్షణ వారోత్సవాలను నిర్వస్తున్నారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వారోత్సవాల పోస్టర్లను అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ వారోత్సవాలు ఈ నెల 24 నుంచి 28 వరకు మహిళలకు ఆర్థిక అక్షరాస్యత,మహిళా శ్రేయస్సు కోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణ పాటించడం ప్రథమ బాధ్యతగా గుర్తించాలని కోరారు. ఇందులో లీడ్ బ్యాంక్ మేనేజర్ ఉత్పల్ కుమార్‌దాస్, జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం పద్మ భూషణ్ రాజు, టిజిబి రీజినల్ మేనేజర్ ప్రభుదాస్ పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు : డీఎం విశ్వనాథ్



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆసిఫాబాద్ డిపో ఆధ్వర్యంలో వాంకిడి జాతరకు ఆసిఫాబాద్ నుండి 03 బస్సులు, కాగజ్ నగర్ నుండి ఈస్ గామ్ 06 బస్సులు, బెల్లంపల్లి నుండి బుగ్గ కు 15 బస్సులు .ఆసిఫాబాద్ నుండి నంబాలకు 04 మొత్తం 28 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆసిఫాబాద్ నుండి వాంకిడి కు బస్సు చార్జి పెద్దలకు 40 రూపాయలు, పిల్లలకు 20 రూపాయలు, కాగజ్‌నగర్ నుండి ఈస్‌గామ్‌కు బస్సు చార్జి పెద్దలకు 30 రూపాయలు, పిల్లలకు 20 రూపాయలు, బెల్లంపల్లి నుండి బుగ్గ కు బస్సు చార్జి పెద్దలకు 40 రూపాయలు, పిల్లలకు 20 రూపాయలు ఆసిఫాబాద్ నుండి నంబాల కు బస్సు చార్జి పెద్దలకు 70 రూపాయలు, పిల్లలకు 40 రూపాయలు,జాతరకు వెళ్ళే ప్రతి బస్సులోను మహా లక్ష్మి స్కీం వర్తిస్తుంది. కావున భక్త మహాశయులందరూ ఆర్టీసీ బస్సులలోనే సుఖవంతమైన ప్రయాణం చేయగలరని కోరారు.

## రోడ్డు సమస్య తీర్చకపోతే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయం

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
దశాబ్ద కాలంగా ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యలు తీర్చకపోతే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయమని భీంపూర్ మండల గ్రాడ్యుయేట్ జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ కమిటీ సభ్యులు నరేష్ రెడ్డి మాట్లాడారు. ఎన్నో ప్రభుత్వాలు మారుతున్న మా ప్రాంతం రోడ్డు సమస్య ను ఎదుర్కొంటూనే ఉందన్నారు. పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిన పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. ప్రతి ఎన్నికల్లో పార్టీల నాయకులు వాగ్దానాలు చేస్తూ ఓట్లు దండు కుంటున్నార్నన్నారు. రోడ్డు సమస్య తీర్చడం ప్రభుత్వంతో కాకుంటే మా మండలాన్ని పక్కన ఉన్న మహారాష్ట్రలో కలపాలని డిమాండ్ చేశారు. లేని యెడల రానున్న రోజుల్లో దశలవారీగా రోడ్డు సాధన కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామన్నారు. మా గ్రామాల్లో ఏ నాయకున్ని, అధికారుల్ని, తిరగనివ్వమని మాకు మేమే స్వయం పాలన చేసుకుంటామని స్పష్టం చేశారు. ఇందులో నితిన్, శైలేందర్ యాదవ్, నితిన్ యాదవ్, లతీఫ్, శ్రీనివాస్ యాదవ్ ఆయా గ్రామాల గ్రాడ్యుయేట్‌లు పాల్గొన్నారు.






## సీఎం పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ నేతల అరెస్టు

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పోలీసులు ముందస్తుగా బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు. బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానిశెట్టి విద్యాసాగర్‌ను కోటపల్లి పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఉదయాన్నే విద్యాసాగర్ ఇంటికి వెళ్లిన పోలీస్ లు బలవంతంగా అతడగిని అరెస్ట్ చేసి పోలీస్ వాహనంలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ తనకు అరెస్టులు కొత్తేమి కాదని, తెలంగాణ ఉద్యమంలో లాఠీలకు ఎదురొడ్డి నిలిచి తెలంగాణ సాధించుకున్న సత్తా బీఆర్ఎస్ నాయకులకు ఉందని అన్నారు. ప్రజా పాలన అంటూ గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి తన పర్యటనల సమయంలో బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయిస్తూ తెలంగాణ ఉద్యమకారుల గొంతు నొక్కాలని చూస్తున్నారని విమర్శించారు. రోజురోజుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను తట్టుకోలేక అక్రమ అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు.

---



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో మాతా-శిశు ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా- శిశువుల సంక్షేమంలో భాగంగా ప్రత్యేకంగా మాతా-శిశు ఆసుపత్రిని ఏర్పాటు చేసి సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఆసుపత్రికి వచ్చే వారితో మర్యాదగా వ్యవహరిస్తూ వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. గర్భిణుల వివరాలు నమోదు చేసుకొని సమయానుసారంగా వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందించడంతో పాటు గర్భస్థ సమయంలో తీసుకోవాల్సిన పౌష్టికాహారం, పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు. పిల్లల సంక్షేమం లో భాగంగా టీకాలు, మందులు సకాలంలో అందించాలని సూచించారు. అంతేకాకుండా ప్లాస్టిక్ చెత్త చెదారాన్ని ఆసుపత్రి ఆవరణలో పడవేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలపై ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుద్ధ్యం విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం కాలేజ్ రోడ్డు లో నిర్మిస్తున్న మహాప్రస్థానం (వైకుంఠధామం) ను సందర్శించి కొనసాగుతున్న పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్‌ఎం‌ఓ‌లు, భీష్మ, శ్రీధర్, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)** ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి, పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందన్నారు. అన్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో మొత్తం 46 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో మొత్తం 19107 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. ఇందులో 17141 మంది పట్టభద్రులు, 1966 మంది ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. ఇప్పటికే ఓటరు గుర్తింపు స్లిప్పుల పంపిణీ ప్రక్రియ ప్రారంభమైందని, ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఓటరు అవగాహన పెంపొందించడానికి ఆర్డిఓ కార్యాలయంలో నేడు, రేపు అవగాహన కేంద్రాన్ని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలన్నారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించినట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో లైవ్ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయ సంఘాల వారికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు మాస్టర్ ట్రైనర్లచే రెండుసార్లు శిక్షణ కార్యక్రమం నిర్వహించామన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణను ప్రశాంతంగా పూర్తి చేసేందుకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 8 చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామని ఇప్పటివరకు మొత్తం 38 లక్షల 6 వేల 830 రూపాయల నగదు, 3 లక్షల 3 వేల రూపాయల విలువ గల 827 లీటర్ల మద్యాన్ని, 5 వేల 750 రూపాల విలువ చేసే నిషేధిత మత్తు పదార్థాలను, పిడీఎస్ బియ్యం, గుట్కా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డిఓ రత్నకళ్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రవణ్ రెడ్డి, సిరికొండ రమేష్, గంద్రత్ రమేష్, హైదర్, మజార్, జగన్ మోహన్, అధికారులు పాల్గొన్నారు.



## ఓటమి గెలుపునకు నాందికావాలి

**దండేపల్లి, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)** ఓటమి గెలుపుకు నాంది కావాలని అపుడే మనం విజయం సాధిస్తామని రెబ్బనపల్లి మంత్రి రాజు పేర్కొన్నారు. రెబ్బనపల్లి ఉన్నత పాఠశాలలో సంస్థ ఆధ్వర్యంలో మండల స్థాయిలో 6,7,8,9 తరగతుల విద్యార్థులకు క్విజ్ పోటీలు సోమవారం నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. రెబ్బనపల్లి, దండేపల్లి, మూడో స్థానంలో ద్వారక నిలిచాయి. కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఇంచార్జి శర్ఫొద్దీన్, రూపాచారి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎం సభకు తరలిన కార్యకర్తలు




**దండేపల్లి, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)** ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మంచిర్యాల జిల్లాలో ఏర్పాటు చేసిన సీఎం సభకు దండేపల్లి మండలంలోని మామిడిపల్లి గ్రామం నుండి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. శ్రీనివాస్, గోట్ల మహేందర్ గుర్రాల రమేష్ జిల్లపెల్లి భాను చందర్ మాదటి శ్రీనివాస్ జంజిరాల రమేష్. ఫని. నాగవర్మ బుఖ్యరవితోపాటు పలువురు వెళ్లారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

### ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

**కౌటాల, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రంలో సోమవారం మయూరి విద్యాలయం, భారతి విద్య మందిర్, శ్యామ్ మోడల్ స్కూల్ పాఠశాలలకు వెళ్లి భాజపా టీచర్స్ మరియు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరిన సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలు భారతీయ జనతా పార్టీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ కొమురయ్య, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. శాసన మండలిలో ప్రజా గొంతుకగా మీ పక్షాన నిలబడి ప్రభుత్వంతో కొట్లాడి మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని, దేశం కోసం ధర్మం కోసం మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎనలేని కృషి చేస్తున్నారని, ప్రజల కోసం కొట్లాడేది భారతీయ జనతా పార్టీ ఒక్కటేనని కావున భాజపా ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా సంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మాజీ జడ్పీటిసి అరిగేలా నాగేశ్వర్ రావు, జిల్లా కార్యదర్శి బండి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు కుంచాల విజయ్, మాజీ ఎంపీటీసీ మోతిరాం, భీమన్న, బండురావు, తిరుపతి మేకల, మధుకర్, చందు, భూమన్న, శ్రీను, గోమాజి, వెంకటేష్, తిరుపతి, సాయి, సోమయ్య పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**దండేపల్లి, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)** మందమర్రిలో జరిగిన కుంగ్ఫు కారేటే రాష్ట్ర స్థాయి పోటీలు జరిగినాయి పోటీలలో దండేపల్లి మోడల్ స్కూల్ మంకీ ఫిస్ట్ కుంగ్ఫు బాలికలు తమ ప్రతిభను చాటి బహుమతులు సాధించారు. 16 సంవత్సరాల విభాగంలో మొదటి బహుమతి మానస సిరిచందన అక్షయ 14 సంవత్సరాల విభాగంలో నిక్షిత సహస్ర, శ్రీ అచ్చిత రెండవ బహుమతి, గ్రూప్ 12 సంవత్సరంలో విభాగంలో అనూష వీరికి మూడవ బహుమతిని కైవసం చేసుకున్నారు. బహుమతులు సాధించిన విద్యార్థినులను మాస్టర్ బచ్చుల అంజన్న మరియు ప్రిన్సిపాల్ రమేష్ బాబు అభినందించారు జాతీయస్థాయి పోటీలలో కూడా బహుమతులు తీసుకురావాలని కోరారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

**ఉట్నూర్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)** కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మూతి గంగాధర్, మూతి మాధవి సోమవారం ఇంటింటికి వెళ్ళి పట్టభద్రుల ఓటర్లను కలిసి కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు పట్టభద్రులకు వివరిస్తూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వేలాది ఉద్యోగాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్జీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు.





## సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### ఆర్టీసీ ఆర్ఎం సోలో మాన్

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)** ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, కార్మికులు సమన్వయంతో కృషి చేయాలని అదిలాబాద్ రీజినల్ మేనేజర్ సోలోమన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో సిబ్బందికి వారం రోజులుగా నిర్వహిస్తున్న పవర్ శిక్షణ కార్యక్రమానికి సోమవారం ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఆర్ఎం మాట్లాడుతూ సిబ్బంది శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్ర స్థాయిలో పాటించాలన్నారు. ప్రయాణికులతో మర్యాద పూర్వకంగా మెలగాలని సూ చించారు. డిపో పరిధిలో ఖర్చులు తగ్గించడంతోపాటు కేఎంపీఎల్ పెం చాలన్నారు. ప్ర మాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. శిక్షణలో భాగంగా విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. డిపో మేనేజర్ విశ్వనాథ్, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయానికి ఎమ్మెల్సీ ఎన్నికల సామగ్రి

**నిర్మల్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)** ఈనెల 27న నిర్వహించనున్న పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాల వారిగా బ్యాలెట్ బాక్సులు సోమవారం సాయంత్రం నిర్మల్ ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నాయి. బ్యాలెట్ పద్ధతిన నిర్వహించనున్న ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను నిత్యం కలెక్టర్, ఆర్డీవోలు పర్యవేక్షిస్తూ ముందుకు వెళ్తున్నారు.



## క్రీడలతో మానసిక, శారీరక ధృఢత్వం పెరుగుతుంది

### మాజీ మంత్రి జోగు రామన్న



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)** క్రీడలతో మానసిక, శారీరక ధృఢత్వం పెరుగుతుందని, క్రీడల్లో వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని మాజీ మంత్రి, బీఆంఎస్ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న క్రీడాకారులకు సూచించారు. మహాశివరాత్రి సందర్భంగా జైనథ్ మండలం దీపాయి గూడ గ్రామంలో నిర్వ హించిన వాలీబాల్ పోటీలను సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్స హించాలన్న లక్ష్యంతో జోగు ఆశన్న, భోజమ్మల స్మారకార్థం వాలీబాల్ పోటీలను ఏర్పాటు చేశామని తెలి పారు. యువతలో స్నేహభావం పెంపొందిం చేందుకు పోటీలు ఎంతగానో దోహదం అవుతాయని పేర్కొన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ ముందుకు సాగాలన్నారు. ఓడిన వారు మరింత పట్టుదలతో సాధన చేసి ఉన్నత లక్ష్యా ల వైపు అడుగులు వేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో దీపాయిగూడ మాజీ సర్పంచ్ బొల్లి గంగన్న, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షులు లింగా రెడ్డి, మాజీ ఎంపీపీ గోవర్ధన్, లోక చైతన్య రెడ్డి, లోక కృష్ణా రెడ్డి, పండ్ల శిను, చుక్క బోట్ల కేశవ్,అల్లకొండ అశోక్, రామ్ ప్రసాద్, దేవర్థి గణేష్, బి, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సాధికారితకు బ్యాంకర్లు
# చేయూతను అందించాలి
### బ్యాంకర్లతో సమావేశంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)
మహిళా సాధికారితకు బ్యాంకులు చేయూతను అందించాల ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు. సోమవారం రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్ సమా వేశ మందిరంలో బ్యాంకర్లతో సమావేశం ఆమె నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేటి నుంచి ఈ నెల 28 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. మహిళల ఉన్నతి కోసం బ్యాంకులు ఎన్నో రకాల సదుపాయాలను కల్పిస్తున్నాయని తెలిపారు. మహిళలకు సంబంధించి ఆర్థిక అంశాలతో ముడిపడి ఉన్న అన్ని రకాల పథకాలపై మహిళలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. స్వయం సంఘాలకు చేయూత నివ్వడానికి ఎన్నో పథకాలు ఉన్నాయని, మహిళా సాధి కారిత సాధించడానికి ఎంతగానో తోడ్పడతాయని తెలి పారు. మహిళలకు పొదుపుపై విస్తృత అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలన్నారు. బ్యాంకు సహకారంతో మహిళ లు వాణిజ్య, వ్యాపార రంగాల్లో రాణించగలుగుతున్నారని తెలిపారు. ఆర్థిక అక్షరాస్యత పై మహిళలు అందరూ తప్పని సరిగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ వారో త్సవాల్లో భాగంగా ఈ నెల 25న మంగళవారం 2కే రన్ నిర్వహించాలని, యువత, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం అధికారులతో కలిసి కలెక్టర్ ఆర్థిక అక్షరాస్యత వారో త్సవాలకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఆర్డీఓ రత్న కళ్యాణి, డీఆర్డీఓ విజయలక్ష్మి, డీఈఓ. పి. రా మారావు, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డీఎంహెచ్ఓ రాజేందర్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డీహెచ్ఎస్ఓ రమణ, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మనస్థాపంతో
# యువతి బలవ్మనరణం

రెబ్బెన, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)
యువతుల బాధలు కొన్ని చెప్పుకోలేనివి. కాని పరిష్కా రం కానివి కావు. వారిలో ఆరోగ్యపరంగా చైతన్యం తీసుకురావడానికి ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నా కూడా వాటి పట్ల అవగాహన లేని కొం దరు ఆత్మహత్యకు పాల్పడుతూ కుటుంబంలో విషాదం నింపుతున్నారు. అదే కోవలో ఓ యువతి రజస్వల కాలేదన్న బెంగతో ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలో చోటు చేసు కుంది. రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం. మండలంలోని గోలేటి గ్రామ పంచాయతీ పరిధిలో చింతకుంట్ల పోచంకు నలుగురు కూతుళ్ళు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద కూతురు చింతకుంట్ల సంధ్య (22) కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. అయితే ఇంతవరకు రజస్వల కాలే దన్న కారణంగా తల్లిదండ్రులకు చెబుతూ బాధ పడేది. ఆమెకు వారు అనేక సార్లు ధైర్యం చెప్పినా కూడా తీవ్ర మనస్తాపానికి గురై ఇంటిలో ఆదివారం రాత్రి పురుగుల మందు సేవించింది. ఆమెకు తీవ్ర వాంతులు కావడంతో గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తర లించారు. మెరుగైన చికిత్స కోసం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ ఆమె మృతి చెందినట్లు ధ్రువీకరించారని ఎస్సై వెల్లడించారు. తండ్రి పోచం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. చింతకుంట్ల సంధ్య మృతితో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



కాగజ్‌నగర్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)
కిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ వారి ఆధర్వంలో ప్రతి మంగళవారం నిర్వహించే ఉచిత కంటి పరీక్షల్లో ఎంపికైన క్యాటరక్ట్ పేషంట్లను సొసైటీ ఖర్చులతో రవాణా మరియు భోజనం సదుపాయం కల్పించి ఈ రోజు 17 మందికి ఆపరే షన్ కోసం నేడు బెల్లంపల్లి లయన్స్ కంటి ఆస్పత్రికి పంపిం చిన డా.కొత్తపల్లి శ్రీనివాస్, డా.కొత్తపల్లి అనిత అనంతరం డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్స రాలలో వేల మందికి ఆపరేషన్ చేయించామని ఈ అవకా శాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆపరేషన్ చేయించికొని లబ్ది పొందిన వారు మరి కొంతమందిని ప్రోత్సహించాలని కోరారు. గోపి కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు కృషి చేయాలి



చింతలమానేపల్లి, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)
చింతలమానెపల్లి మండలంలోని రవీంద్రనగర్, బాబాపూర్ లంబడి హెట్టి గ్రామాల్లో ముఖ్య కార్యకర్తలతో డా.పాల్వాయి హరీష్ బాబు సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని తెలియ జేయడం జరిగింది. గ్రామస్తులు పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాజపా సంగారెడ్డి మాజీ జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసి అరిగేలా నాగేశ్వర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యాల ఏమాజీ, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎల్ములే మల్లయ్య, మండల అధ్యక్షులు రాము, మాజీ సర్పంచ్లు చౌదరి నానయ్య, సుశీల్ మండల్, తుకారాం, సుధాకర్, రంగన్న, తివారీ, మురళి, పురుషోత్తం చారి, రమేష్, బలరాం, శంకర్, రామ య్య, శంకర్, బాబు మేస్త్రి, పరేష్, గణేష్, రాజన్న, కారు, తిరుపతి గౌడ్, కమలాకర్, సంతోష్, శంకర్, ప్రణయ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ పొమ్మంటుంది బీఆర్ఎస్ వద్దంటుంది
# కోనప్ప బీజేపీలోకి రండి
### కోనేరు కోనప్పను బీజేపీలోకి ఆహ్వానించిన సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు

సిర్పూర్ (టి), ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)
సిర్పూర్ మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ప్రసంగించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని, కాంగ్రెస్ పొమ్మంటుందని, బీఆర్ఎస్ వద్దంటుందని, ఈ సందర్భంలో వారిని భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. వారి అనుభవానికి, వయసుకు సముచిత గౌరవం కల్పిస్తామని , భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని వారికి పిలుపునివ్వడం జరిగింది. అలాగే సిర్పూర్ నియోజకవర్గంలో అతిథి నాయకులు పర్యటనలు చేస్తూ విమర్శలు చేస్తున్నారని అన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గత సంవత్సరం 10 లక్షల క్వింటాల పత్తి కొనుగోలు చేస్తే, ఈ సంవత్సరం 20 లక్షల క్వింటాల్ల పత్తి కొనుగోలు చేసి రూ.1500 కోట్ల రూపాయలు రైతుల ఎకౌంట్లో జమ చేయడం జరిగిందని, ఇది కేవలం నరేంద్ర మోడీ ప్రభుత్వ కృషి వలన సాధ్యమైందని తెలిపారు. అలాగే ఆర్అండ్‌బీ మరియు పంచాయతీరాజ్ రోడ్ల కోసం నిధులు మంజూ రు చేయించడం జరిగిందని, కొన్ని పనులు ప్రారంభమ య్యాయని, కొన్ని పనులు ప్రారంభించాల్సి ఉందని, నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలియ జేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు ఓటేసి, ప్రశ్నించే గొంతుకలకు బలాన్ని చేకూరాల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో భాజపా సంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసి అరిగెల నాగేశ్వర్ రావు, మండల అధ్యక్షురాలు లావణ్య, నీరటి సత్యనారాయణ, ఎల్ములే శంకర్, అశోక్ ఆర్య పాల్గొన్నారు.

# బ్యాలెట్ బాక్స్ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి
### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)
మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవ ర్గాల పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్ని కలలో భాగంగా ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు జరుగనున్న పోలింగ్ కొరకు బ్యాలెట్ బాక్స్ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయ డం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కు మార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడి యో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధి కారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణలతో కలిసి ఎన్నికల విభా గం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతిని ధులు, అభ్యర్థుల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27న జరుగనున్న శాసన మండలి సభ్యుల ఎన్నికల పోలింగ్ నిర్వహణ కొరకు ర్యాండ మైజేషన్ చేయడం జరిగిందని తెలిపారు. పట్టభద్రుల ఎన్ని కల కొరకు 48 జంబో బ్యాలెట్ బాక్సు కేటాయించగా అం దులో 8 అదనపు బాక్సు, 48 స్మాల్ బ్యాలెట్ బాక్సు కేటా యించగా అందులో 8 అదనపు బాక్సు, ఉపాధ్యాయుల ఎన్ని కల కొరకు 44 స్మాల్ బ్యాలెట్ బాక్సు కేటాయించగా అందు లో 8 అదనపు బాక్సును కేటాయించడం జరిగిందని తెలిపా రు. జిల్లాలో 40 పట్టభద్రులు, 18 ఉపాధ్యాయ ఎన్నికల కొరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 26వ తేదీన ఉదయం 10 గం?లకు ర్యాండమైజేషన్ ప్రక్రియలో కేటాయించిన ప్రకారంగా జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో బ్యాలెట్ బాక్సు, ఇతర సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని, భద్రతా చర్యల మధ్య పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా అధికా రులు, ఏజెంట్లు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబం ధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# ఎమ్మెల్సీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

## ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**

మెదక్, నిజామా బాద్, ఆదిలాబాద్, కరీంనగర్ నియోజకవర్గాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌ను పారదర్శకంగా నిర్వ హించాలని జిల్లా ఎన్నికల అధి కారి, కలెక్టర్ వెంకటేష్ అధికారు లను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొరకు నియమింబడిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, అదనపు ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఈ నెల 27న జరిగే పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తం గా ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వ హించాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రక్రియ సజావు గా సాగేలా పర్యవేక్షించాలని సూచించారు. ప్రిసైడింగ్ అధికారులు డైరీపై పూర్తి అవగాహ న కలిగి ఉండాలన్నారు. ఈ నెల 26న ఉద యం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో సామగ్రి పంపిణీ కేంద్రానికి చేరు కోవాలని, సకాలంలో రిపోర్టు చేసి పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన సామగ్రి, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పరిశీలించి కేటాయించిన ప్రకారం ఉన్నవాటి వివరాలు సరి చూసుకుని తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్సులకు సీలు వేయాలని, సిబ్బంది కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహించాలని ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియ వెబ్ కాస్టింగ్ ఉంటుందని, విధుల్లో నిర్లక్ష్యం లేకుండా వ్యవహరించాలని, పోలింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపట్లు లేకుండా పూర్తి చేయాలని తెలిపారు. అధికారులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల నియమ నిబంధనలను పాటిస్తూ, బాధ్యతాయుతంగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీ.ఓలు తమ పర్య వేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వ హించాలన్నారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్స్ ఎలా వినియోగించాలో వివరించారు. ఎన్నికలనిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర చాలా కీలకమని, మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల నియమనిబంధనలు సూచనలను తప్పకుండా పాటించాలన్నారు. ఈనెల 27న జిల్లాలో జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియను సజావుగా ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా, ఎన్నికల నిర్వహణలో కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహించాలని, నివేదికలను త్వరగా అందజేయాలని తెలిపారు. ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ కోసం ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్లు, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ డీడీగా బాధ్యతలు స్వీకరించిన ఎర్రయ్య

**ఉట్నూర్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**

ఐటీడీఏ డీడీగా ఎర్రయ్య సోమవారం ఐటీ డీఏడీడీ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఎన్ని రోజులు ఇంచార్జి పాలనలో ఐటీడీఏ డీడీ పోస్టు ఎట్ట కేలకు రెగ్యులర్ అధికారి వచ్చారు. డీడీగా ఎర్రయ్య రావడంతో ఐటీడీఏ అధికారులు జగన్ ఇతర అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీడీ ఎర్రయ్య మా ట్లాడుతూ ఐటీడీఏ పరిదిలో ఆశ్రమ పాఠశాల ల విద్యను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

# రైతుల రాస్తారోకో

**చెన్నూర్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**

సీసీఐ అధికారులు పత్తిని కొనుగోలు చేయడం లేదంటూ మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు సోమవారం రాస్తారోకో చేపట్టారు. చెన్నూరు-మంచిర్యాల ప్రధాన రహదారి చెన్నూరు కాటన్ మిల్లు వద్ద రోడ్డుపై బైఠాయించారు. సీసీఐ అధికారుల తీరును ఎండగడుతూ దాదాపు రెండు గంటల పాటు రాస్తారోకో చేయడంతో ఎటు వాహనాలు అటే నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 20 రోజుల నుంచి పత్తిని కొనుగోలు చేయడం లేదన్నారు. మూడు రోజుల క్రితం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పట్టణంలోని పత్తి మిల్లులను సందర్శించి పత్తి కొనాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో రెండు రోజుల పాటు కొనుగోళ్లు చేసి చేతులు దులుపుకున్నారన్నారు. లేని పోని ఆంక్షలు విధిస్తూ పై నుంచి పత్తి కొనుగోలు చేసే ఆదేశాలు రాలేదంటూ అలసత్వం వహిస్తున్నారని రైతులు వాపోయారు. రోజుల తరబడి ఇక్కడే ఉంటూ ఇబ్బందులకు గురవుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘ టన స్థలానికి చేరుకుని రైతులు, అధికారులతో సంప్రదిం పులు జరిపి ధర్నాను విరమింపజేశారు. చెన్నూరు, కోటపల్లి, భీమారం, జైపూర్ మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.



# తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు

## ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప హెచ్చరిక

**కాగజ్‌నగర్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తనపై తప్పుడు ఆరోపణలు చేయటం మానుకోవాలని, భవిష్యత్తులో పునరావృతమైతే ఊరుకునేది లేదని సిర్పూరు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప హెచ్చరించారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను ఇక్కడే పుట్టి పెరిగానని, ఈ ప్రాంత ప్రజలు గుండెల్లో పెట్టుకొని తనను మూడుసార్లు గెలిపించారని తెలిపారు. తనను వలసవాది అంటూ అనటం సరికాదన్నారు. వాస్తవంగా బీఆర్ఎస్ నా యకుడు ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ వలస వాది అని ఎద్దేవా చేశారు. పుట్టింది ఆలంపూర్‌లో ఎమ్మెల్యేగా పోటీ చేసింది సిర్పూరులో, మళ్లీ నాగర్‌కర్నూల్‌లో ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయ్యారని గుర్తు చేశారు. అయినా సిగ్గులేకుండా మళ్లీ సిర్పూరులో టూరిస్టు వ్యక్తిగా వచ్చి పోతున్నట్టు తెలిపారు. తాను ఎక్కడా అవినీతికి పాల్పడలేదన్నారు. తనపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఇక ఊరుకునేది లేదన్నారు. తగిన విధంగా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ప్రవీణ్‌కుమార్ ఆగడాలకు సంబంధించిన 380 వీడియోలున్నాయని, త్వరలోనే ఒక్కొక్కటి విడుదల చేస్తానన్నారు. సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.



# ఆర్థిక కార్యకలాపాలపై అవగాహన ఉండాలి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**



ప్రతిఒక్కరూ ఆర్థిక కార్యకలాపాలపై అవగహన కలిగి ఉండాలని కలెక్టర్ వేంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో మహిళ ఉద్యోగులకు నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా 2016 నుంచి ప్రతి గ్రామం, పట్టణంలో ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు అవగహన కల్పిస్తున్నారన్నారు. ఈనెల 24వ తేది నుంచి 28వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత ఉత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. మహిళలు, గృహ బడ్జెట్, సూక్ష్మ పొదుపు, శ్రామిక మహిళలు నెలవారీ పొదుపు వంటి అంశాలపై దృష్టిసారించాలన్నారు, అనంతరం ఆర్థిక అక్షరాస్యత ఉత్సవాలకు సంబంధించిన గోడప్రతులన అవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ద శుక్లా, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, జిల్లా లీడ్ బ్యాంక్ మేనెజర్ రాజేశ్వర్ జోషి, డీఆర్‌డీవో దత్తారాం పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలపై ప్రభుత్వానికి పట్టింపు లేదు

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**కాగజ్‌నగర్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**

ప్రజల ప్రాణాలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపులేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. సోమవారం కాగజ్‌నగర్ ఈసుగాం ఆలయ సమీపంలోని బ్రిడ్జి వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ సొరంగ మార్గంలో పైకప్పు కూలి ప్రమాదంలో ఎనిమిది గల్లంతైతే సీఎం ఎన్నికల ప్రచారంలో పాల్గొనటం విడ్డూరంగా ఉందన్నారు. కుమరం భీం జిల్లా కాగజ్‌నగర్ నుంచి ఇతర మండలాలకు వెళ్లే ప్రధాన రోడ్డుపై ఇరుకైన వంతెన వెడల్పు చేయాలని డిమాండు చేశారు. ఇరుకైన వంతెన వల్ల ప్రమాదాలు జరిగి పలువురు మృత్యువాత పడుతున్నా అధికారులు, ఎమ్మెల్యే పట్టించుకోవటం లేదన్నారు. ఎమ్మెల్సీ దండే విఠల్ కూడా ప్రొసీడింగ్‌లు తెస్తున్నా పనులు మాత్రం చేయటం లేదన్నారు. కేవలం నాలుగు నుంచి ఐదు కోట్ల రూపాయలు వెచ్చిస్తే బ్రిడ్జిల వెడల్పు చేసే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు వెంటనే స్పందించి వంతెనలను వెడల్పు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





### తాతలు, తండ్రుల కాలం నుంచి
# ఇక్కడ ఉంటున్నాం ఇప్పుడేం సర్వే

- రెవెన్యూ అధికారులను అడ్డుకున్న స్థానికులు
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ స్పందించి ఇందారం భూమి వ్యవహారంపై విచారణ జరిపించాలి
- అక్రమంగా పట్టా చేసుకున్న వారిని, వారికి
- సహకరించిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్

జైపూర్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)
ఏళ్లుగా ఇళ్లు నిర్మించుకుని తాతలు, తండ్రుల కాలం నుంచి తాము ఇక్కడ జీవిస్తున్నాం.. తమ ఇండ్ల అడుగు భూమిని ముత్యంరావు వారసుడిగా చెప్పుకునే ఆనంద్ కృష్ణ మోస పూరిత పట్టాలు చేసుకున్నాడు. ఇందులో హద్దులు గుర్తిం చేందుకు ఇప్పుడు సర్వే ఏందీ అంటూ ఇందారం గ్రామ స్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఇందారం గ్రామంలో 1113 సర్వే నెంబరులో హద్దులు గుర్తించేందుకు సోమవారం సర్వేయర్ రామస్వామి సర్వే నిర్వహి స్తుండగా గ్రామస్థులు అడ్డుకున్నారు. వందల ఏళ్లుగా ఇండ్లు నిర్మించుకుని తాము ఇక్కడ జీవిస్తున్నామని, ఆనంద్‌కృష్ణ అనే వ్యక్తి మోస పూరిత పట్టాలు చేసుకున్నాడని పేర్కొన్నా రు. మిగులు భూములను గ్రామంలో పట్టాలు లేకుండా ఉన్న భూములను రెవెన్యూ అధికారుల సహకారంతో పట్టా లు చేసుకుని సర్వే పేరుతో స్థానికులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. వందల ఏళ్లుగా స్థిర నివా సం ఏర్పాటు చేసుకున్న భూ ములకు పట్టాలు ఇచ్చిన రెవె న్యూ అధికారులపై చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశా రు. ఇంటి అడుగు స్థలాలను పట్టాలు చేసుకుని గుంటకు డబ్బులు కావాలని డిమాండ్ చేసి పట్టా చేస్తానని చూస్తు న్నారన్నారు. కలెక్టర్ స్పందించి ఇందారం భూమి వ్యవహారంపై విచారణ జరిపి అక్రమంగా పట్టా చేసుకున్న వారిని, వారికి సహకరించి పట్టాలుచేసిన రెవెన్యూ అధికా రులపై చర్యలు తీసుకోవాలన్నారు. అ నంతరం సర్వేయర్‌కు వినతి పత్రం అందించారు. సర్వేయర్‌ను, రెవె న్యూ సిబ్బంది గ్రామస్థులు అడ్డుకోవడంతో వారు వెనుదిరిగి వెళ్లిపోయారు.

---

### కుందారం అడవిలో
# పెద్దపులి సంచారం



భీమారం, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)
జైపూర్ మండలంలోని కుందారం అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. అటవీ అభి వృద్ధి సంస్థ(టీజీఎఫ్డీసీ)కు చెందిన నీలగిరి ప్లాంటేషన్ లో పెద్దపులి పాదముద్రలను ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుందారం అటవీ ప్రాంతంలో పులి తిరుగుతోందని, జైపూర్ క్రాస్ రోడ్డు నుంచి ఆరె పల్లి ఘటం మీదుగా కుందారం వరకు అటవీ మా ర్గంలో ఎవ్వరూ వెళ్లవద్దని సూచించారు. పంట పొలా లకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నా రు. మంచిర్యాల, చెన్నూర్ రేంజ్ అటవీ శాఖ సెక్షన్, బీట్ అధికారులు భగవంతరావు, భీమయ్య, సతీష్, శ్రీధర్, సాయికిరణ్, రాకేష్ అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తున్న ప్రాంతాల్లోరక్షణ చర్యలు చేపడుతున్నారు.

### మహేష్ కుటుంబానికి
# భరోసా చెక్ అందజేత

బెల్లంపల్లి, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)
బెల్లంపల్లి మండల ఫొటో, వీడియోగ్రాఫర్ల సంఘం సభ్యుడు దివంగత అడిచెర్ల మహేష్ కుటుంబానికి రూ. 1,90,000 భరోసా పథకం చెక్ ను తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం అందజేశారు. పట్టణంలోని కన్నాలు బస్తీకి అడిచర్ల మహేష్ 2024 అనారోగ్యంతో మృతి చెందాడు. మహేష్ మహేష్ కుటుంబానికి తెలం గాణ రాష్ట్ర ఫొటో వీడియో గ్రాఫర్ల సంఘం తరుపున ప్రవేశ పెట్టిన కుటుంబ భరోసా పథకంతో మంజూరైన రూ.1,60,000, బెల్లంపల్లి మండల యూనియన్ నుంచి సహాయార్థం సేకరించిన రూ.30000 కలిపి మొత్తం రూ.1,90,000 చెక్ ను మహేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు ఉదయ్ కుమార్, మహేష్, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్లకొండ కనకయ్య, మాజీ రాష్ట్ర కార్యదర్శి అప్పాసు రామన్న, జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు నల్ల సతీష్, జిల్లా మాజీ గౌరవ సలహాదారు కాంపెల్లి శంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

---

# ఆయుర్వేదిక్ మొక్కలను సంరక్షించాలి



జన్నారం, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)
అడవిలో ఉండే రకరకాలైన ఆయుర్వేదిక్ మొక్కలు, వాటి ఉప యోగాలను తెలుసుకుని సంరక్షించాలని ఇందనపల్లి అటవీ రేంజ్ అధికారి కారం శ్రీనివాస్ అన్నారు. సోమవారం రేంజ్ పరిధిలోని కవ్వాల్ సెక్షన్, సోనాపూర్ బీట్లో సిబ్బందితో కలిసి పర్యటించారు. నీటి వనరు, సోలా ర్పంపు సమీపంలో పెరిగిన గడ్డిలో ఆయుర్వేదిక్ మొక్కలను పరిశీలిం చారు. ఆయుర్వేదిక్ మొక్కలను గు ర్తించి సిబ్బందికి వాటి గురించి తెలి యజేశారు. కొన్ని రకాల ఆయు ర్వేదిక్ మొక్కలు తినడం ద్వారా వన్యప్రాణులు ఆరోగ్యకరంగా ఉంటా యని తెలిపారు. ఆయుర్వేదిక్ మొ క్కలు పలు రకాల వ్యాధుల నివార ణకు వాడవచ్చని, అలాంటి ఉపయోగకరమైన మొక్కలను గుర్తించి వాటిని సంరక్షించాలని సిబ్బందికి సూచించారు. సో లార్ పంపుల ప్రాంతాల్లో గడ్డి పంపకంపై దృష్టి పెట్టాలన్నారు. సెక్షన్ అధికారులు హన్మంతరావు, రవి పాల్గొన్నారు.

### స్వయం ఉపాధి రుణాలు
# సద్వినియోగం చేసుకోవాలి

నెన్నెల, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)
సెర్ప్ ద్వారా అందించే స్వయం ఉపాధి రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ అన్నారు. న్యూ ఎంటర్‌ప్రైజెస్ పథకంలో భాగంగా నం దులపల్లి, మన్నెగూడెం గ్రామాల్లోని పెరటి కోళ్ల పెంపకం యూనిట్లు, అజోళ్ల పిట్లు, పశువుల పాకల నిర్మాణాలను సోమ వారం పరిశీలించారు. యూనిట్ల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాకే ఆదర్శంగా నిలిచేలా యూనిట్లను నడి పించుకోవాలన్నారు. అందుకు స్థానిక అధికారులు ఎప్పట ప్పుడు లబ్ధిదారులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచిం చారు. మహిళల అభ్యున్నతికి, కుటుంబం ఆర్థికంగా బలో పేతం కావడానికి సెర్ప్ రుణాలు ఉపయోగపడుతున్నాయ న్నారు. అనంతరం ఉపాధిహామీ నిధులతో చేపడుతున్న అభి



వృద్ధి పనులను పరిశీలించారు. పాఠశాలల్లో ప్రహరీల నిర్మాణా లను మార్చి 10వ తేదీలోగా పూర్తి చేసి బిల్లులు చెల్లించా లన్నారు. వ్యవసాయ అభివృద్ధి కోసం చేపడుతున్న ఉపాధి హామీ పనులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎంపీవో శ్రీనివాస్ ఉన్నారు.

---

### మహిళా శ్రామిక దినోత్సవాన్ని
# విజయవంతం చేయాలి

ఉట్నూర్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)
అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవం వచ్చేనెల 8న మానాలలో నిర్వహించే సభకు అధిక సం ఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు దాదే రావ్ అన్నారు. సోమవారం స్థానిక ఐటీ డీఏ ఆఫీస్ ముందు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా దాదే రావ్ మాట్లాడుతూ మహిళల, ఆది వాసి మహిళల హక్కులు రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామా జిక, రాజకీయ రంగాల్లో మహిళలు అనేక రకాలుగా వివక్షత, అణిచివే తకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ పురుషాధిక్యత సమాజంలో మహిళలకు సమానంగా సమ న్యాయం రాజకీయ, సామాజిక భాగస్వామ్యం చే యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గోడం నగేశ్, నాయకులు తిరుపతి, మనోజ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు రేణుక, జిల్లా నాయకులు ఇందిరా, హన్మం తు రావ్, త్రిమూర్తి, జుగదిరావ్, సుమన్ బాయి తదితరులు ఉన్నారు.

# పురుగుల మందు తాగి ఆత్మహత్య

వాంకిడి, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)
మహారాష్ట్ర చంద్రపూర్ జిల్లా జీవితి హెరెవా గ్రామానికి చెందిన సుదాం (33) మద్యం మత్తులో పురుగుల మం దు సేవించి సోమవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం కూలీ పను లు చేసుకుంటూ జీవనం సాగించే సుదాం పత్తి తీత సమయంలో వాంకిడి మండల ప్రాంతం లోనే కుటుం బంతో కలిసి వచ్చి కూలీ పనులు చేసుకునే వాడు. వచ్చి న కూలీ డబ్బులతో తరుచూ మద్యం తాగుతూ బానిస య్యాడు. ఇదే క్రమంలో ఆదివారం భార్యతో కలిసి హెరాపూర్ అత్తగారింటికి వెళ్లాడు. సోమవారం తన బైక్ పై వాంకిడికి వచ్చాడు. స్థానిక ఫర్టిలైజర్ షాపు నుంచి పురుగుల మందు. కొనుగోలు చేసి ఆర్లీ గ్రామ శివారులోని పత్తి పంట చేల్లలోకి వెళ్లి పురుగుల మందు తాగి ఆ త్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

---

### 1.85 లక్షల క్వింటాళ్ల
# కందుల కొనుగోలు లక్ష్యం

డీసీసీబీ డైరెక్టర్, జైనథ్ పీఏసీఎస్ చైర్మన్ బాలురి గోవర్ధన్ రెడ్డి



ఆదిలాబాద్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)
ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన కందుల కొనుగోళ్లకు గాను ప్రభుత్వం జిల్లాకు 1,85,890 క్వింటాళ్ల లక్ష్యం కేటా యించినట్లు డీసీసీబీ డైరెక్టర్, జైనథ్ పీఏసీఎస్ చైర్మన్, కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలురి గోవర్ధన్ రెడ్డి తెలి పారు. కంది పంట పంటలను కొనుగోలు చేయడంతో పాటు రైతుల సమస్యల పరిష్కారానికై కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవే ళలా కృషి చేస్తోందనీ, ఇప్పటికే రైతులకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన కందుల కొనుగోళ్ల క్వింటాళ్లను సైతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయమని అన్నారు. అదేవిధంగా రైతులు అమ్ముకున్న సోయాబీన్ పంటకు సంబంధించిన డబ్బులు సైతం విడుదల చేయడం జరిగిందనీ సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మూడు లక్షల నలభై వేల క్వింటాళ్ల సోయాబీన్ కు 166 కోట్ల పేమెంట్ చేయడం జరిగిందని తెలిపారు. మరోవైపు జిల్లాలో యూరియా బస్తాల కొరత ఉందని వస్తున్న వార్తలు అవస్తవమని ఎలాంటి యూరి యా బస్తాల కొరత లేదన్నారు. జిల్లాలోని రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దన్నారు. జైనథ్ సహకార సంఘం కు 11, 665 రాగ, ఇంకా 405 బ్యాగుల స్టాక్ ఉందని వెల్ల డించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూ చించారు. రైతు లు నాణ్యమైన పంటను మార్కెట్ కు తీసుకు వచ్చి అమ్ముకోవా లని సూచించారు. అటు కందుల పంట కొనుగోళ్ల పెంప కంపై ఉత్తర్వులు జారీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి ఎ సీతక్క తో పాటు పంట కొనుగోలు పెంపకానికి కృషి చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల్ శంకర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డిలకు గోవర్ధన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.







## బీజేపీ, బీఆర్ఎస్‌ది

# చీకటి ఒప్పందం

## కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీఆర్ఎస్, బీజేపీ కుట్ర

- బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదు..
- బీజేపీని బొంద పెట్టాలి
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్, కవిత ఎవరికి ఓటేస్తారో చెప్పాలి
- వండిన అన్నంలో ఉప్పు పోసేందుకు బీజేపీ ప్రయత్నం
- బండి సంజయ్‌వి వీధి నాటకాలు
- మెట్రో, రింగ్ రోడ్డు పనులకు కిషన్ రెడ్డి పడ్డుతున్నాడు..
- తెలంగాణ ప్రజల ఆకాంక్షలకనుగుణంగా పాలన
- ఇందిరమ్మ సర్కారు రాగానే 55వేల ఉద్యోగాలిచ్చాం
- ప్రజాపాలనలో పేదలకు మేలు చేసే కార్యక్రమాలు
- లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండు సున్నా
- పోటీ చేయని పార్టీకి కాంగ్రెస్‌ను విమర్శించే హక్కు లేదు
- కులగణన ఎందుకు చేయలేదో బండి సంజయ్ చెప్పాలి
- మంచిర్యాల పట్టభద్రుల ప్రచార సభలో సీఎం రేవంత్ రెడ్డి
- నరేందర్ రెడ్డిని గెలిపంచాలని విజ్ఞప్తి
- మంచిర్యాలలో సభ సక్సెస్‌తో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**
'లోక్ సభ ఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోయి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టలేని బీఆర్ఎస్ రాష్ట్రంలో ఉప ఎన్నికలొస్తే గెలుస్తుందట. అధికారంలో ఉన్న పదేళ్లలో చాలామంది ఎమ్మెల్యేలను చేర్చుకోవడంతో పాటు కాంగ్రెస్ నుంచి గెలిచిన సబితకు, టీడీపీ నుంచి గెలిచిన తలసాని శ్రీనివాస్‌కు మంత్రి పదవులిచ్చినప్పుడు రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయి? బీఆర్ఎస్ గతమే.. భవిష్యత్తు లేదు. పట్టభద్రుల ఎన్నికల్లో బీజేపీని బొంద పెడితేనే.. తెలంగాణ ప్రాజెక్టులకు నిధులు వస్తాయి. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఆ పార్టీకి చిత్తశుద్ధి లేదు. కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించడంటున్న పట్టభద్రులైన కేసీఆర్, కేటీఆర్, హరీశ్వు, కవిత తాము ఎవరికి ఓటేస్తారో పట్టభద్రులకు సమాధానం చెప్పాలి..' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. సోమవారం మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం, సంకల్ప సభల్లో ఆయన మాట్లాడారు.

**కేటీఆర్ బీజేపీ నేతల కాళ్లు పట్టుకుంటున్నారు..**
'బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో నిధుల కోసం ఢిల్లీ వెళ్లకుండా.. కేటీఆర్ ఇప్పుడు ఢిల్లీ వెళ్లి చీకట్లో బీజేపీ నే తల కాళ్లు పట్టుకుంటున్నారు. నిధుల కోసం కేంద్ర ప్రభు త్వం వద్దకు వెళ్లాలంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న మాతో కలిసి రావాలి. కానీ చీకటి బేరాలు కుదుర్చుకునేందుకు ఢిల్లీ వెళుతున్నారు. బీఆర్ఎస్ బీజేపీలు చీకటి ఒప్పందం కుదు ర్చుకున్నాయి. అందుకే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని పెట్టలేదు. బండి సంజయ్ ద్వారా బేరాలు కుదుర్చుకున్నా రు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్కు అభ్యర్థి లేకున్నా ఓడించాలంటున్నారంటే, దాని వెనుక మతలబు ఏంటో చెప్పాలి. బీజేపీతో చీకటి ఒప్పందంలో భాగంగా.. అరెస్టుల నుంచి తప్పించుకోవడానికే బీఆర్ఎస్ పోటీ నుంచి తప్పకుందని ప్రజలు గమనించాలి. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభా కర్రావు, శ్రవణావులను అమెరికాలో దాచిపెట్టారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ వారిని ఎప్పుడు అరెస్టు చేస్తారో చెప్పాలి. ఫార్ములా ఈ రేస్, గొర్రెల స్కామ్ కాగితాలను ఈడీ పట్టుకుపోయింది. కేటీఆర్, హరీష్ రావు ఢిల్లీ వెళ్లి కాళ్లు పట్టుకోగానే బండి సంజయ్ కేసులు నీరు గారుస్తున్నారు..' అని సీఎం మండిపడ్డారు. కులగణన సర్వే మోదీ ఎందుకు చేయలేదు? 'కులగణనపై బీజేపీ నేత, కేంద్రమంత్రి బండి సంజయ్ భావోద్వేగాలు రెచ్చగొట్టేలా వీధినాటకాలు ఆడుతున్నారు. అజ్ఞానంతో మాట్లాడుతున్నాడు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ముస్లిం ఉపకులాలకు రిజర్వేషన్లు అమలవుతున్న మాట వాస్తవం కాదా? బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వడం ఇష్టం లేని బీజేపీవి చావు తెలివితేటలు. మతం పేరుతో ప్రతిసారీ విద్వేషాలు రెచ్చగొడితే ఎవరూ నమ్మరు. కులగణన సర్వేను మోదీ ప్రభుత్వం ఎందుకు చేయలేదు? చేయకపోగా ఇప్పు డు వండిన అన్నంలో ఉప్పు వేసేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోంది. బలహీనవర్గాలకు అన్యాయం చేయాలని చూస్తోంది. మేము వందేళ్ల సమస్యను పరిష్కరించాం. మంద కృష్ణ మాదిగను కౌగిలించుకున్న మోదీ సమస్య పరిష్కరించలేదు. మా ప్రభుత్వమే ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చేసింది. 100 ఏళ్ల కింద తెల్లోళ్లు చేసిన తరువాత నేను కులగణన చేసి లెక్క తేల్చిన ఘనత నాది. నా లెక్కలు తప్పయితే మేమంతా ముక్కు భూమికి రాస్తాం. బీజేపీకి దమ్ముంటే.. జనగణన, కులగణన చేయాలి..' అని రేవంత్ సవాల్ విసిరారు. తెలంగాణకు శకునిలా కిషన్రెడ్డి 'కేంద్రమంత్రి కిషన్రెడ్డి తెలంగాణకు శకునిలా మారాడు. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్డు ఇతర ప్రాజెక్టులకు నిధులు రాకుండా అడ్డుకుంటున్నాడు. కాశీలో గంగ, ఢిల్లీలో యమున, గుజరాత్లో సబర్మతి నదులను ప్రక్షా ళన చేస్తున్న బీజేపీ హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనకు మాత్రం అడ్డుపడుతోంది..' అని సీఎం విమర్శించారు.

### బీఆర్ఎస్ అభ్యర్థి లేదు కదా.. కేసీఆర్, కేటీఆర్, హరీష్, కవిత ఓటు ఎవరికి?

బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోమవారం మంచిర్యాలలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం పాల్గొని మాట్లాడారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేయడం లేదు.. పట్టభద్రులైన కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత వారి ఓటు ఎవరికీ వేయబోతున్నారని సీఎం రేవంత్ ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య జరిగిన చీకటి ఒప్పందంలో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను నిలబెట్టలేదని అన్నారు. అంతర్గతంగా బీఆర్ఎస్ ఓట్లను బీజేపీకి వేయించేలా కేసీఆర్ ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థిగా నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టింది.. ప్రభుత్వానికి, పట్టభద్రులకు వారిధిగా ఉంటారనే నరేందర్ రెడ్డిని అభ్యర్థిగా నిలబెట్టినట్లు తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ కుట్రలు, కుతంత్రాలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలహీన పర్చాలని ప్రయత్నిస్తున్నాయి.. బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించారని, కేసీఆర్ అందుకే ఫామ్‌హౌజ్‌కు పరిమితం అయ్యారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి.. పార్లమెంటు ఎన్నికల్లో గుండు సున్నా తెచ్చుకున్న బీఆర్ఎస్‌కు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థులే లేకుండా పోయారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో పోటీ చేయని పార్టీకి రాజకీయ పార్టీ అని చెప్పుకునే అర్హత ఉందా..? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమాన్ని పట్టభద్రులు ముందుండి నడిపారు.. జాగ్రత్తగా ఆలోచించి ఈ ఎన్నికల్లో ఓటు వేయాలని పట్టభద్రులకు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

### బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కై పనిచేస్తున్నాయి

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన అతికొద్ది కాలంలోనే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. గత పది సంవత్సరాలలో దేశంలో బిజెపి రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రజలకు ఏం అభివృద్ధి చేసిందో చెప్పాలని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటేనన్నారు. బీజేపీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకోవడం కోసం బిఆర్ఎస్ రహస్యంగా కృషి చేస్తోందన్నారు. బిఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిని ఎమ్మెల్సి ఎన్నికల బరిలో ఎందుకు దింపలేదో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సి అభ్యర్థి నరేందర్ రెడ్డికు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.



### పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి

**ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి**

తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి అన్నారు. ఓటరు నమోదు చేసుకున్న వారందరికీ రూ.3 లక్షల ప్రమాద బీమా కల్పిస్తానన్నారు. సింగరేణిలో పని చేస్తున్న గ్రాడ్యుయేట్లకు ప్రమోషన్లు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వానికి పట్ట భద్రులకు మధ్య వారధిగా ఉండి సమస్యలను పరిష్కరించడానికి ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

### మాస్టర్‌ప్లాన్‌కు నిధులివ్వండి..

**మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్రావు**

మంచిర్యాలలో మాస్టర్‌ప్లాన్ అమలుకు అనుగుణంగా పను లు మొదలు పెట్టామని, అందుకు రూ.78కోట్లు, గూడెం సత్యనారాయణస్వామి ఆలయ అభివృద్ధికి రూ.12కోట్లు కేటాయించాలని ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తానని, ఎమ్మెల్యే తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో సభలో హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి.











# మేము చేసిన మంచిని చూసి ఓటేయండి

## మంచిర్యాల సభలో సీఎం రేవంత్ రెడ్డి

**వేలాదిగా తరలివచ్చిన పట్టభద్రులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి హామీ**

మంచిర్యాల, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)

మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచిర్యాల జిల్లా నస్పూర్లోని కలెక్టరేట్ సమీపంలో ఉన్న మైదానంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సంకల్పసభ ఉత్సాహంగా సాగింది. ఉమ్మడి జిల్లా నుంచి వేలాదిగా పట్టభద్రులు హాజరు కావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోష్ కనిపించింది. మంచిర్యాల డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవర్గాల్లోని సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఇంద్రవెల్లిలో భారీ బహిరంగ సభ నిర్వహించి ఎన్నికల శంఖారావం పూరించారని తెలిపారు. ఉమ్మడి జిల్లా ప్రజలు ఎల్లప్పుడూ కాంగ్రెస్ వెన్నంటే ఉన్నారని అన్నారు. జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని సీఎం ప్రకటించడంతో ప్రజలు, కాంగ్రెస్ శ్రేణుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. ఈ సభలో మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, పీసీసీ చీఫ్ మహేశ్కుమార్ గౌడ్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, కంటోన్మెంట్, భూపాలపల్లి ఎమ్మెల్యేలు శ్రీగణేశ్, గండ్ర సత్యనారా యణరావు, రాష్ట్ర కనీస వేతన సవరణ బోర్డు చైర్మన్ జనక ప్రసాద్, ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జీలు శ్యాంనాయక్, అడె గజేందర్, కంది శ్రీనివాస్, పీసీసీ ప్రధాన కార్యదర్శి రవళి, ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి ఆత్రం సుగుణ, జిల్లా, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

### సురేఖమ్మ 24 గంటలు పని చేస్తున్నరు: సీఎం

'మంచిర్యాల ప్రజలు అదృష్టవంతులు. మీరు ఒక్క ఓటు వేసి ఎమ్మెల్యేను ఎన్నుకుంటే మీకు ఇద్దరు వచ్చారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్రావు రోజుకు 16 గంటలు పని చేస్తే, డీసీసీ అధ్యక్షురాలిగా సురేఖమ్మ 24గంటలు పని చేస్తున్నారు' అని సీఎం రేవంత్రెడ్డి కొనియాడారు.















# రాజాసాబ్‌లో నా పాత్ర ఎంతో స్పెషల్

## ప్రభాష్‌కు నేను పెద్ద ఫ్యాన్ : మాళవిక మోహనన్



కొత్త పరిశ్రమ, కొత్త భాష అనగానే కాస్త కంగారు పడ్డా. అయితే.. నిదానంగా అలవాటు పడ్డా. కొత్త నగరంలో కొత్త సంస్కృతిని ఆకళింపు చేసుకున్నా. ముఖ్యంగా తెలుగు భాషపై ఇష్టం, ఆసక్తి రెండూ పెరిగాయి. ఆ పదాలు పలికే విధానం, శబ్దం నాకు నచ్చాయి.' అంటున్నది కేరళ కుట్టి మాళవిక మోహనన్. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్ 'ది రాజాసాబ్' గురించి ఆమె మాట్లాడిరది. అందులో తన పాత్ర గురించీ, అనుభవాల గురించి ఆసక్తికరంగా వెల్లడిరచింది. ''ది రాజాసాబ్' హారర్ కామెడీ మూవీ. ఇప్పటివరకూ నేను చేయని జోనర్. చాలా సినిమాల్లో హీరో పాత్ర ఎదిగే కొద్దీ స్త్రీ పాత్ర తగ్గిపోతూవుంటుంది. కానీ 'ది రాజాసాబ్'లో అలాకాదు. ఇందులో ఆద్యంతం నా పాత్ర బలమైనదే. అద్భుతమైన సన్నివేశాల్లో నటించాను. 'బాహుబలి' నుంచి ప్రభాస్‌కి నేను పెద్ద ఫ్యాన్. ఆయనతో కలిసి పనిచేయాలని కలలు కన్నా. సెట్‌లో ఆయన్ను చూసి ఆశ్చర్యపోయా. అంతపెద్ద స్టార్ చాలా నార్మల్‌గా ఉంటారు. సపోర్టివ్ కూడా. ఆయన ఉన్న ప్రదేశాన్నంతా కంఫర్టబుల్‌గా మార్చేస్తారు. మనతో సరదాగా గడుపుతారు. సెట్‌లో ఉన్న టీమ్ మొత్తానికీ మంచి ఫుడ్‌ని పంపిస్తారు. దగ్గరుండి బిర్యాని తినిపిస్తారు.. కామెడీ టైమింగ్‌తో నవ్విస్తారు. నిజంగా ప్రభాస్ చాలా స్వీట్.' అంటూ తెగ పొగిడేసింది మాళవిక మోహనన్.

# సమంత రెండో పెళ్లికి రెడీ?



స్టార్ హీరోయిన్ సమంత నాగచైతన్యతో విడాకులు తీసుకుంది. ఇప్పుడు పెళ్లి లైఫ్‌కి దూరంగా ఉంటోంది. తాజాగా ఆమె మరోసారి పెళ్లికి సిద్ధమయ్యిందని తెలుస్తుంది. తిరుగులేని స్టార్ హీరోయిన్‌గా రాణిస్తుంది. ఆమె ఏం మాయ చేసావె చిత్రంతో టాలీవుడ్‌కి పరిచయమైంది. తెలుగు ఆడియెన్స్ ని అలరిస్తుంది. ఇప్పుడు తెలుగు అమ్మాయిలా మారింది. ఆమె ఎన్నో సూపర్ హిట్ మూవీస్‌లో నటించింది. యంగ్‌స్టర్స్ అందరితోనూ చేసింది. ఇప్పుడు లేడీ ఓరియెంటెడ్ చిత్రాలకే పరిమితమవుతుంది. ప్రస్తుతం ఆమె సినిమాలకు బ్రేక్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఏడాది పాటు సినిమాలకు దూరంగా ఉంటున్నట్టు ప్రకటించింది. సినిమాలు చేసే సమయంలోనే నాగచైతన్యని ప్రేమించి పెళ్లి చేసుకుంది. నాలుగేళ్లు కలిసి కాపురం చేశారు. టాలీవుడ్‌లో అన్యోన్య దంపతులుగా మెలిగారు. కానీ ఊహించిన పరిణామాలు వీరి జీవితంలో చోటు చేసుకున్నాయి. కుటుంబం, వ్యక్తిగతంకి సంబంధించిన కారణాలతో ఈ ఇద్దరు విడిపోయారు. నాలుగేళ్ల తర్వాత విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత సమంత చాలా కుంగిపోయింది. చాలా డిస్ట్రర్బ్ అయ్యింది. దీంతో అనారోగ్యానికి కూడా గురయ్యింది. మయోసైటిస్ వ్యాధి బారిన పడిన విషయం తెలిసిందే దాన్నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటుంది. పూర్తిగా కోలుకునేందుకే సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. త్వరలోనే ఆమె మళ్లీ రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తుంది. అయితే సమంత మరోసారి పెళ్లి చేసుకుం టుందనే రూమర్స్ చాలా వినిపించాయి. వాటిని వారి టీమ్ ఖండిస్తుంది. అయినా ఈ రూమర్స్ ఆగడం లేదు. ఇప్పుడు మరోసారి ఊపందుకున్నాయి. ఈ సారి చాలా స్ట్రాంగ్‌గా వినిపిస్తున్నాయి. పెళ్లికి సమంత ఓకే చెప్పిందని తెలుస్తుంది. పేరెంట్స్ ఇంట్లో సమంతని బాగా ఒత్తిడి తెస్తున్నారట. రెండో పెళ్లి చేసుకోవాలనే డిమాండ్ పెరిగిందట. దీంతో సమంత ఓకే చెప్పిందని లేటెస్ట్ రూమర్. నిజానికి సమంత పెళ్లికి దూరంగా ఉండాలనుకుంది. తాను సింగిల్‌గానే ఉండాలని నిర్ణయించుకుందట. మళ్లీ పెళ్లి చేసుకోకూడదనుకుందట. కానీ ఇప్పుడు ఆమె రెండో పెళ్లికి రెడీ అవుతుందని తెలుస్తుంది. తల్లిదండ్రుల ఒత్తిడి మేరకు తాను ఓకే చెప్పిందనే వార్త ఇప్పుడు హాట్ టాపిక్ అవుతుంది.



# ఢల్లీలో రామ్‌చరణ్ షూటింగ్

## బర్త్‌డే సందర్భంగా టీజర్‌కు ప్లాన్

రామ్‌చరణ్ దర్శకుడు బుచ్చిబాబు సానా కలయికలో ఓ స్పోర్ట్స్ డ్రామా సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. జాన్వీ కపూర్ కథానాయిక. శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా తాజాగా హైదరాబాద్‌లో ఓ కీలక షెడ్యూల్ పూర్తి చేసుకున్నట్లు తెలిసింది. కాగా, తదుపరి షెడ్యూల్ మార్చి తొలి వారం నుంచి ఢల్లీలో మొదలు కానుందని సమాచారం. ఆ షెడ్యూల్‌లో రామ్‌చరణ్‌తో పాటు ప్రధాన తారాగణంపై కుస్తీ నేపథ్య సన్నివేశాలు చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. చరణ్ దీంట్లో అందర్నీ ఆశ్చర్యపరిచేలా ఓ కొత్త క్యారెక్టరైజేషన్‌లో కనిపించనున్నారు. ఈ సినిమాకు 'పెద్ది' అనే పేరుతో పాటు మరో రెండు టైటిల్స్ పరిశీలనలో ఉన్నాయని తెలుస్తోంది. మార్చి 27న రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా టైటిల్ టీజర్ విడుదలయ్యే అవకాశముంది.

# బాలీవుడ్‌లో స్త్రీ పాత్రలకు తక్కువ ప్రాధాన్యత

డైరెక్టర్ అనురాజ్ బసు దర్శకత్వం వహించిన గ్యాంగ్ స్టర్ చిత్రంతో కంగనా బాలీవుడ్ తెరంగేట్రం చేసింది. ఇందులో ఆమె నటనకు ప్రసంసలు అందుకుంది. ఆ తర్వాత ఫ్యాషన్ సినిమాతో సూపర్ హిట్ ఖాతాలో వేసుకుంది. ఈ చిత్రానికి ఉత్తమ సహాయ నటిగా జాతీయ అవార్డు అందుకుంది. హిందీలో క్వీన్, మణికర్ణక, తను వెడ్స్ మను వంటి చిత్రాలతో స్టార్ డమ్ అందుకుంది. తెలుగులో ప్రభాస్ నటించిన ఏక్ నిరంజన్ చిత్రంలో నటించింది కంగనా. ఈ మూవీతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది. ఆమె నటించిన తను వెడ్స్ మను సినిమా రూ.100 కోట్లు దాటిన తొలి హీరోయిన్ సెంట్రిక్ సినిమాగా నిలిచింది. తాజాగా బాలీవుడ్ పై షాకింగ్ కామెంట్స్ చేసింది కంగనా. బాలీవుడ్ సినిమాల్లో వివాహబంధాన్ని తప్పుగా చూపిస్తున్నారని ఆమె అన్నారు. అంతే కాదు బాలీవుడ్ సినిమాల్లో స్త్రీల విలువను తగ్గించే సందర్భాలెన్నో చూశాను అని కంగనా సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.



# మొన్న బాబాయ్.. నేడు అబ్బాయ్‌తో..

ప్రశాంత్‌నీల్ డైరెక్షన్‌లో ఊర్వశీ రౌతేలా ప్రత్యేక పాత్ర

గత కొద్ది రోజులుగా బాలీవుడ్ భామ ఊర్వశీ రౌతేలా పేరు మీడియాలో మారు మ్రోగిపోతోంది. నిజానికి ఊర్వశీ రౌతేలా టాలీవుడ్ లోకి 2023లో అడుగు పెట్టిన ఏడాదే 'వాల్తేర్ వీరయ్య'తో పాటు 'ఏజెంట్', 'బ్రో', 'స్కంద' మూవీస్ లో స్పెషల్ సాంగ్ లో నర్తించి భారీ ఎత్తున సందడి చేసేసింది. అయితే అప్పటికే ఆమె 'బ్లాక్ రోజ్' అనే ద్విభాషా చిత్రం (తెలుగు, హిందీ)లో హీరోయిన్ గా నటించింది కానీ అదింకా విడుదలకు నోచుకోలేదు. ఇక బాలకృష్ణ సరసన ఏ ముహూర్తాన ఊర్వశీ రౌతేలా 'డాకు మహరాజ్'లో నటించిందో కానీ ఆమె ప్రతి కదలిక అందరి దృష్టినీ విశేషంగా ఆకర్షించింది. ఆమెతో కలిసి బాలకృష్ణ వేసి స్టెప్పులు సోషల్ మీడియాలో పాజిటివ్ గానూ నెగెటివ్ గానూ కూడా వైరల్ అయ్యాయి. దానికి తోడు ఇటీవల ఈ సినిమా నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కాగానే... ఆమె సన్నివేశాలను, పాటను తొలగించారనే ప్రచారం జరిగిపోయింది. కానీ అందులో నిజం లేదని తెలిసింది. అయితే... ఓటీటీలో వివిధ భాషల్లో స్ట్రీమింగ్ కాగానే ప్రేక్షకులు బ్రహ్మ రథం పట్టేస్తున్నారు. ఇది చాలదన్నట్టుగా ఇప్పుడు ఈ అందాల ముద్దుగుమ్మ జూనియర్ ఎన్టీఆర్– ప్రశాంత్ నీల్ మూవీలోనూ ఓ కీలక పాత్ర పోషించబోతోందనే వార్త ఫిల్మ్ సర్కిల్స్ లో చక్కర్లు కొడుతోంది. ఇటీవలే ఈ సినిమా షూటింగ్ ను దర్శకుడు ప్రశాంత్ నీల్ మొదలెట్టాడు. అందులో ఊర్వశీ నటిస్తోందని, వచ్చే షెడ్యూల్ లో ఆమె జాయిన్ అవుతుందని అంటున్నారు. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో ఓల్డ్ కోల్ కతా బ్యాక్ డ్రాప్ లో కొన్ని సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ పీరియాడిక్ యాక్షన్ మాస్ మూవీలో ఎన్టీయార్ సరసన రుక్మిణీ వసంత్ నటిస్తోంది. అలానే మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. వచ్చే యేడాది జనవరి 9న రాబోతున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. విశేషం ఏమంటే... 'వాల్తేర్ వీరయ్య, డాకు మహారాజ్' తర్వాత ఊర్వశీ రౌతేలాకు ఇది మూడో సంక్రాంతి మూవీ అవుతుంది.



# ఒకేసారి రెండు భాషాల్లో..

## యశ్‌కు మరో రికార్డు



కేజీఎఫ్ ఫ్రాంఛైజీ తర్వాత కన్నడ స్టార్ హీరో యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ టాక్సిక్. పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. యశ్ 19వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త అభిమానులు, మూవీ లవర్స్‌ను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఈ మూవీని ఒకేసారి రెండు భాషల్లో షూట్ చేయనున్నారు. టాక్సిక్‌ను కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో చిత్రీకరించనున్నారు. భారీ స్థాయిలో ఒకేసారి రెండు భాషల్లో తెరకెక్కుతున్న ఇండియన్ మూవీగా నిలువనుంది టాక్సిక్. యశ్ ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో డబ్బింగ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. లేడీ సూపర్ స్టార్ నయనతార, బాలీవుడ్ నటి హ్యూమా ఖురేషి, తారా సుటారియా కీలక పాత్రలు పోషిస్తున్నారు. బ్రదర్–సిస్టర్ కథతో 1970స్ గోవా, కర్ణాటక బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా సాగనుందని ఇన్‌సైడ్ టాక్. కేజీఎఫ్ ఫ్రాంఛైజీ లాంటి గ్లోబల్ బ్లాక్ బస్టర్ ప్రాజెక్టు తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి. ఇప్పటికే మేకర్స్ వింటేజ్ టాక్సీ, రౌండప్ క్యాప్ పెట్టుకున్న యశ్ ప్రీ లుక్ విడుదల చేయగా సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది.

# అడవికి రక్షణ



అడవుల్లో అగ్గి ఆర్పేందుకు శాటిలైట్ సాయం

**నిర్మల్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**

ఇటీవలి కాలంలో అడవుల్లో తరచూ మంటలు లేచి విలువైన అటవీ సంపద కాలి బూడిదవుతోంది. ప్రమాదాల కారణంగా వన్యప్రాణులు సైతం ప్రాణాలు కోల్పోతున్నాయి. ఎండలు ముదురుతుండడంతో ముమ్మందు మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు అటవీ శాఖ యాక్షన్ ప్లాన్ చేపట్టింది. ఇందుకోసం ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు శాటిలైట్ సహకారం తీసుకుంటున్నారు. ఇండియన్ స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ సర్వే నివేదిక ఆధారంగా ఉమ్మడి వరంగల్ తోపాటు ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాలతో పాటు కవ్వాల్, అమ్రాబాద్ టైగర్ జోన్లలో ఎక్కువ అగ్నిప్రమాదాలు జరిగే అవకాశాలున్నట్లు గుర్తించారు. ఈ ప్రాంతాల్లోని 43 ఫారెస్ట్ రేంజ్‌ల పరిధిలో ఉన్న 1,106 ప్రాంతాలను ఫైర్ జోన్లుగా గుర్తించారు. సాధారణంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నుంచి మే వరకు అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరుగుతుంటాయి. ప్రమాదాల నివారణపై సంబంధిత ఫారెస్ట్ ఆఫీసర్లు ప్రత్యేక దృష్టి పెట్టారు. అడవుల్లోకి పశువుల కాపర్లు అగ్గిపెట్టెలు, బీడీలు, సిగరెట్లు తీసుకువెళ్లకుండా చర్యలు చేపడుతున్నారు. దీంతోపాటు అడవులకు ఆనుకొని ఉన్న పంట పొలాలను రైతులు దహనం చేయకుండా చూస్తున్నారు. అలాగే తునికాకు సేకరణ కోసం అడవుల్లోకి వచ్చే కూలీలపై కూడా దృష్టి పెడుతున్నారు. అడవులను ఆనుకుని ఉన్న గ్రామాల్లో ఫారెస్ట్ ఆఫీసర్లు పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రమాదాల నివారణకు స్థానికులు సహకరించాలంటూ కోరుతున్నారు.

**శాటిలైట్ సహకారంతో..**

అగ్ని ప్రమాదాల సమాచారంతోపాటు నివారణ చర్యల కోసం ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ శాటిలైట్ సహకారం తీసుకుంటోంది. అన్ని డివిజన్లలోని ఫారెస్టు సిబ్బంది సెల్ ఫోన్లను నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌కు లింక్ చేశారు. ఇందు కోసం ప్రత్యేకంగా యాప్ రూపొందించారు. ఈ యాప్ ప్రతి ఫారెస్ట్ సిబ్బంది సెల్ ఫోన్‌లో రిజిస్టర్ అయి ఉంటుంది. అడవుల్లో ఎక్కడైనా అగ్ని ప్రమాదం జరిగితే ఆ సమాచారాన్ని శాటిలైట్ సిగ్నల్ అటవీ సిబ్బంది సెల్ ఫోన్లకు మెసేజ్ పంపిస్తుంది. లొకేషన్‌తో సహా వివరాలను అందిస్తుంది. సిబ్బంది అప్రమత్తమై చర్యలు తీసుకుంటారు.

**ఇన్‌ఫార్మర్లకు రివార్డులు..**

అడవుల్లో అగ్ని ప్రమాదాల సమాచారాన్ని అందించే ఇన్‌ఫార్మర్లకు సీక్రెట్ సర్వీస్ ఫండ్ ద్వారా నగదు రివార్డులను అందించనున్నారు. ఇప్పటికే చెట్ల నరికివేత, కలప స్మగ్లింగ్ సమాచారం తెలుసుకునేందుకు అటవీశాఖ కొన్ని కీలకమైన ప్రాంతాల్లో ఇన్ఫార్మర్లను నియమించింది. వీరిని ప్రస్తుతం అగ్ని ప్రమాదాల సమాచారం కోసం వినియోగించుకోవాలని నిర్ణయించారు.

**ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నం**

అడవుల్లో అగ్ని ప్రమాదాలను అరికట్టేందుకు సరిహద్దు జిల్లాల ఫారెస్ట్ ఆఫీసర్లతో కోఆర్డినేషన్ చేస్తూ సమాచారం ఇచ్చిపుచ్చుకుంటున్నాం. అటవీ డివిజన్ పరిధితో సంబంధం లేకుండా సమీప అడవిలో అగ్నిప్రమాదం జరిగితే అందరం బాధ్యత తీసుకుంటున్నాం. స్పెషల్ పెట్రోలింగ్‌లు చేపడుతున్నాం. క్విక్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేసి డివిజన్ ఆఫీసులో కంట్రోల్ రూమ్ రెడీ చేశాం. సమాచారం అందగానే క్విక్ రెస్పాన్స్ టీమ్‌లు అక్కడికి చేరుకుని అగ్ని నిరోధక చర్యలను చేపడతాయి. అడవులకు సమీపంలోని గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

## అత్తపై గొడ్డలితో అల్లుడి దాడి

**ఇచ్చోడ, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**

మద్యం మత్తులో అత్తపై అల్లుడు గొడ్డలితో దాడి చేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కమలా పూర్కు చెందిన నాగాడే శశికళ కూతురు రేణుకకు నార్నూర్ మండలంలోని మహాగావ్‌కు చెందిన బావనే వెంకటితో 2008లో వివాహమైంది. అప్పటి నుంచి వెంకటి మద్యం సేవించి తరచూ ఇంట్లో గొడవ చేస్తుండడంతో రేణుక కమలాపూర్‌లో ఉంటుంది. వెంకటి సైతం ఇక్కడే కూలీ పనులు చేసుకుంటూ ఉంటున్నాడు. ఇక్కడ సైతం తాగివచ్చి గొడవ చేస్తున్నాడు. ఆదివారం సైతం తాగి ఇంట్లో గొడవ పడుతుండగా శశికళ అడ్డుపడింది. దీంతో ఆగ్రహానికి గురైన వెంకటి పక్కనే ఉన్న గొడ్డలితో ఆమెపై దాడి చేయడంతో గాయాలయ్యాయి. స్థానికులు రిమ్స్‌కు తరలించి చికిత్స అందించారు. పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై మహేందర్ సంఘటనా స్థలానికి చేరుకుని వెంకటిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## మహిళ బలవన్మరణం

**కడెం, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**

పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు కడెం మండలం గంగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని దేవుని గూడెంకు చెందిన పెంద్రం రాజేశ్వరి (50) ఈనెల 22న భర్త లింగుతో గొడవపడింది. దీంతో మనస్తాపం చెంది పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు నిర్మల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించడంతో ఆదివారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.

## పోల్‌చీటీలు అందజేత

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**

ఈనెల 27న నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్లకు ఎన్నికల సంఘం అధికారికంగా పోల్‌చీటీలు అందజేస్తోంది. జిల్లాలో పట్టభద్రుల ఓటర్లు 14,935 మంది ఉండగా టీచర్స్ ఓట ర్లు 1593 మంది ఉన్నారు. ఓటరు సీరియల్ నంబర్, పేరు, తండ్రి పేరు, చిరునామా, పోలింగ్ కేంద్రం, లొకేషన్ మ్యాప్, పోలింగ్ తేది, సమయం వంటి వివరాలతో ముద్రించిన చీటీలను ఓటర్లకు రెవెన్యూ సిబ్బంది ద్వారా అందజేస్తున్నారు. రెండు రోజులుగా జిల్లాలోని అన్ని కేంద్రాల పరిధిలో ఈ ప్రక్రియ సాగుతోంది. మంగళవారంలోగా పంపిణీ పూర్తి చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈనెల 26 వరకు పంపిణీ జరిగే అవకాశం ఉన్నట్లుగా సిబ్బంది చెబుతున్నారు.

## పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న 62 మంది



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**

శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికకు సంబంధించి విధులు నిర్వహించే ఉద్యోగ ఓటర్లు సోమవారం తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. వారి కోసం కలెక్టర్‌లో ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశారు. మొత్తం 96 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోగా సోమవారం 62 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మంగళవారం వరకు అధికారులు అవకాశం కల్పించారు. కాగా ఈ కేంద్రాన్ని కలెక్టర్ రాజర్షి షా సందర్శించి ఓటింగ్ తీరును పరిశీలించారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన సత్తా చాటాలి : ముధోల్ ఎమ్మెల్యే

**ముథోల్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**

ఎన్నికల గడువు సమీపిస్తున్నందున ప్రతి కార్యకర్త, ఉపాధ్యాయ, పట్టభద్రుల ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు బీజేపీ అభ్యర్థులకు వేయాలని కోరాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. సమయం రెండు రోజులే ఉండటంతో ఓటర్లను నేరుగా గాని, ఫోన్ చేసి ఓటును అభ్యర్థించాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పేలా బీజేపీ కార్యకర్త ముందుకు సాగి, విజయమే లక్ష్యంగా పని చేసి,రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి మన సత్తా చాటాలన్నారు. బైంసా మున్సిపాలిటీలో కాషాయ జెండా ఎగురవేసేందుకు మార్గం సుగమమవుతుందన్నారు.



## ఆర్థిక కార్యకలాపాలను ప్రణాళికబద్ధంగా చేయండి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**

ఆర్థిక కార్యకలాపాలను ప్రణాళికబద్ధంగా చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. దుర్గాప్రసాద్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం లతో కలిసి భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రూపొందించి గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక కార్యకలాపాలను ప్రణాళికబద్ధంగా చేయాలని తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని, తెలివిగా నడుచుకోవాలని, బాధ్యతాయుతంగా అప్పు చేయాలని, సమయానికి తిరిగి చెల్లించి మంచి క్రెడిట్ స్కోర్ కొనసాగించాలని తెలిపారు. వచ్చే ఆదాయంలో నెలసరి బడ్జెట్ను ప్లాన్ చేసుకొని పొదుపు చేయాలని, మీ ముఖ్య అవసరాలను సరిగ్గా గుర్తించాలని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని, పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించి ఖర్చు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంకుల అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

### గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణుల విస్తృతంగా ప్రచారం



**సారంగాపూర్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**

కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్పోర్స్ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు అభ్యర్దించారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రచారంలో భాగంగా సోమవారం మండల కేంద్రంతో పాటు జామ్, రవీంద్ర నగర్, మలక్ చించొలి, భోరిగామ్, అడెల్లి గ్రామాలతో అనుబంధ తండాలల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లోజి నర్సయ్య తోపాటు కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆల్ఫోర్స్ విద్య సంస్థల అధినేత వూట్కూరి నరేందర్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే నిరుద్యోగుల సమస్యలను పరిస్కారం చేసిందని తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు రాజేశ్వర్, నవీన్ రెడ్డి, నారాయణ రెడ్డి,లక్ష్మన్, సత్యం, జగదీష్, రాము, భోజాగౌడ్, పోతన్న, భూమన్న ఉన్నారు.

# ముక్కంటిని స్వయంగా అభిషేకిస్తున్న గంగమ్మ

- రెండు వేల సంవత్సరాల నాటి బుగ్గ ఆలయం
- ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణలోనే ఉంది..
- బుగ్గ జాతర వేడుకలకు ఏర్పాట్లు పూర్తి
- రూ. 3 కోట్లతో దేవాలయానికి రోడ్డు..
- ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు..
- నేటి నుంచి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు





**బెల్లంపల్లి, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
మహాశివరాత్రి పర్వదిన వేడుకలకు బుగ్గ దేవాలయం ముస్తాబయింది. పెద్ద బుగ్గ దేవాలయంలో జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మూడు రోజుల పాటు బుగ్గ దేవాలయంలో జాతర వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. పట్టణానికి ఆరు కిలోమీటర్ల దూరంలో అటవీ ప్రాంతం గుట్టల మధ్య వెలసిన బుగ్గ దేవాలయం మహాశివరాత్రి జాతరకు ప్రసిద్ధిగాంచింది. ఈ నెల 25 నుంచి 27 వరకు మహాశివరాత్రి వేడుకలు దేవాలయంలో భక్తి పారవశ్యంలో జరుగుతాయి. జాతరకు దేవాలయంలో తగిన వసతులు కల్పించారు. దేవాలయానికి మొక్కులు చెల్లింపు కోసం భక్తులు వేలాదిగా తరలి వస్తారు. అదే స్థాయిలో ఏర్పాట్లు కూడా చేశారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. బుగ్గ దేవాలయం జాతరకు మూడు రోజుల పాటు భక్తులతో సందడిగా ఉంటుంది. శివరాత్రి పర్వదినం ఉపవాసాలు చేస్తారు. మూడు రోజుల పాటు భక్తులు ఇక్కడే ఉంటారు. శైవ క్షేత్రంలో భక్తులు నిద్ర చేసి నైవేద్యం సమర్పిస్తారు. భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారం గా కొలుస్తారు. శివుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు. బెల్లంపల్లి బుగ్గ దేవాలయంలో జరిగే మహాశివరాత్రి జాతరకు రాష్ట్ర నలుమూలల నుంచి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర నుంచి వేలాదిగా భక్తులు తరలి వస్తారు. వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఆలయ ఆవరణలో షామియాలు ఏర్పాటు చేశారు. విద్యుత్ దీపాలు అలంకరించారు. వేసవి ఎండలు ఇప్పుడే మొదలవడంతో భక్తులకు ఎండ నుంచి రక్షణ కోసం ఆలయ ఆవరణ మొత్తంగా టెంట్లు ఏర్పాటు చేశారు. దర్శనం కోసం బారికేడ్లు ఏర్పాటు చేశారు. తాగునీటి సదుపాయం ఏర్పాటు చేశారు. ఎమర్జెన్సీ వైద్య కోసం ప్రత్యేకంగా వైద్య సిబ్బందితో క్యాంపును ఏర్పాటు చేశారు. అదేవిధంగా జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భద్రతా చర్యలను పకడ్బందీగా తీసుకున్నారు. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ఆధ్వర్యంలో శివరాత్రి జాతరలో గట్టి బందోబస్తు కోసం భారీగా పోలీసు బలగాలను మోహరించారు. రక్షణ పరమైన ఏర్పాట్లను పూర్తి చేశారు. అటవీ ప్రాంతం మధ్యలో ఉన్న బుగ్గ దేవాలయంలో ఏ లోటు రాకుండా ఎండోమెంట్ అధికారులు, ఆలయ కమిటీ ప్రత్యేక శ్రద్ధ వహించారు. జాతర సందర్భంగా భక్తుల కోసం అన్నదానం నిరంతరాయంగా సాగుతుంది.

## ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు..

మహాశివరాత్రి వేళ పెద్ద బుగ్గ ఆలయం జాతర వేడుకల్లో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుటుంబ సభ్యులతో పాల్గొంటారు. వారితో పాటు పట్టణ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు ఈ జాతరలో పాల్గొంటారు. ప్రత్యేకంగా పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటారు. విఐపీల దర్శనార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుటుంబ సభ్యుల దర్శనం కోసం వస్తున్న తరుణంలో భక్తుల కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఇదే సందర్భంలో జాతరకు వచ్చే వేలాది మంది భక్తులకు ఆనవాయితీగా స్వచ్ఛంద సంస్థలు తమ సేవలను అందించనున్నారు. అందుకోసం ఎండోమెంట్ అధికారులు ఇప్పటికే వ్యాపార వాణిజ్య సమూహాలకు వేలం ద్వారా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## రూ. 3 కోట్లతో దేవాలయానికి రోడ్డు..

జాతర సందర్భంగా రూ.3 కోట్లతో బుగ్గ దేవాలయానికి వెళ్లే ప్రధాన రహదారిలో బీటీ రోడ్డు నిర్మించారు. ఈసారి రహదారి నిర్మాణంతో భక్తులకు ఎంతో సౌకర్యం కలిగింది. 40 ఏళ్లుగా దేవయానికి రోడ్డు లేక భక్తులు నరకయాతన పడ్డారు. ప్రత్యేకించి మహాశివరాత్రి వేడుకల సందర్భంలో మాత్రం భక్తులకు ఈ రహదారి చుక్కలు చూపించేది. ఈ సారి అలాంటి పరిస్థితికి తావు లేకుండా చేశారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రత్యేక చొరవను కనబరిచారు. రోడ్డును నిర్మించి భక్తుల కష్టాలను కడతేర్చారు. శివరాత్రి వేడుకలకు నూతనంగా నిర్మించిన రహదారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందనడంలో అతిశయోక్తి కాదు. రోడ్డు నిర్మాణం పూర్తయిన సందర్భంలో జాతరను దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే గడ్డ వినోద్ రోడ్డును పరిశీలించారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు ఉండేలా ఆయన అధికారులను ఆదేశించారు.

రెండు వేల సంవత్సరాల చరిత్ర ఉన్న ఆలయం ఇది. దీని గురించి ఈ ఏరియాలో తెలియనివాళ్లు ఉండరు. చోళ రాజుల కాలంలో ఈ బుగ్గ రాజేశ్వరాలయాన్ని కట్టించారు. ఇక్కడికి ఎక్కడెక్కడినుంచే లక్షల మంది భక్తులు వస్తుంటారు. ఆహ్లాదకరమైన వాతావరణం భక్తులను కట్టిపడేస్తుంది. మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లికి దగ్గరలో బుగ్గరాజరాజేశ్వరస్వామి ఆలయం ఉంది. ఈ దేవాలయానికి చుట్టుపక్కలరాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు వస్తారు. ఈ దేవాలయంలో జాతర జరిగే రోజుల్లో లక్షలాది మంది స్వామిని దర్శించుకుంటారు. భక్తులు రాత్రి దైవసన్నిధిలో నిద్ర చేసి, ఉపవాస దీక్షలను విరమిస్తుంటారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఎడ్లబండ్లపై వచ్చి ఎంతో నిష్టతో ఉండి ఇష్టదైవాన్ని ఆరాధిస్తారు. ఆలయ ప్రాంగణంలోనే వంటలు చేసుకుని తిని, ఇళ్లకు ప్రయాణం అవుతారు.



## ఆహ్లాదకరంగా...



ఆధ్యాత్మికతతో పాటు ఈ ప్రాంతం భక్తులకు, ప్రకృతి ప్రేమికులకు ఎంతో ఆహ్లాదాన్ని పంచుతోంది. ఆంజనేయస్వామి. అయ్యప్పస్వామి మాలధారణ చేసే భక్తులు కూడా ఇక్కడే ఉంటారు. రాజరాజేశ్వరుడి గుడి పక్కన ఎప్పుడూ ప్రవహించే నీటి ఊట కోనేటిలో పడుతుంటుంది. ఇక్కడికి వచ్చే భక్తులు ఆ కోనేరులో పుణ్యస్నానాలు చేస్తారు. ఇక్కడి ప్రకృతి అందాలు భక్తులను, పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. గుడికి ఎదురుగా ఎత్తైన పచ్చని గుట్ట, గుడి వెనుక రెండు గుట్టలు ఎంతో అందంగా కనిపిస్తాయి. గుడి చుట్టూ ఆకాశానికి నిచ్చెన వేసినట్లు కనిపించే ఎత్తైన చెట్లు ఉన్నాయి. ఆ చెట్ల నీడ కింద భక్తులు. పర్యాటకులు వంటలు చేసుకుని, తిని ఆనందంగా గడుపుతారు.

## ఈ ఆలయంలో ప్రత్యేకత ఏంటంటే...

గర్భగుడిలోని శివలింగంపై నిరంతరంగా గంగాజలం పడుతుంటుంది. మహిమాన్విత దృశ్యాన్ని చూడ్డానికి రెండు కళ్లూ చాలవు. అయితే ఈ గంగాజలం వెనుక పెద్ద కథే ఉంది. అదేంటంటే.. పూర్వకాలంలో దేవతాసంభూతుడైన అఘోర యోగి పుంగవుడు చిత్రకూట పర్వత శ్రేణుల నుంచి ఈ ప్రాంతానికి వచ్చాడని స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. ఇక్కడ తపస్సు చేసుకుంటూ .. కాశీకి వెళ్లి వస్తుండేవాడు. ఆ యోగికి ఉన్న శక్తుల వల్ల 60 గడియలలోనే(24 గంటలు) కాశికి వెళ్లి తిరిగి వచ్చేవాడు. ఇలా కొన్నేళ్ల తర్వాత ఆ యోగికి వృద్ధాప్యం వచ్చింది. దాంతో ఒక రోజు కాశీకి వెళ్లలేక బాధపడ్డాడు. స్వామి నన్ను మన్నించు" అని ఏడుస్తూ. శివుడిని ధ్యానిస్తూ నిద్రలోకి జారుకున్నాడు. అప్పుడు ఆ యోగి భక్తికి మెచ్చి రాజరాజేశ్వరుడు ప్రత్యక్షమై 'ఇకపై నీవు కాశీకి రానవసరం లేదు. నేను నీ కోసం ఇక్కడే కొలువై ఉంటాను. మూడు గుట్టల నుంచి లిప్తకాలం పాటు కూడా ఆగకుండా వస్తూ గంగ నన్ను సేవిస్తుంది. అని చెప్పి మాయమైపోయాడు. అని స్థానికులు చెప్తారు. అందుకే శివలింగంపై గంగాజలం ఆగకుండా పడుతుందంచారు.





## మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకొని శైవ క్షేత్రాలకు వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సోలోమన్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్ పరిధిలోని ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్, డిపో నుంచి ఈనెల 27 వరకు ప్రత్యేక బస్సులు నడుపుతు న్నట్లు తెలియజేశారు. నిర్మల్ నుంచి వేములవాడ 30 బస్సులు ఒక్క వంద 60 ట్రిప్పులు మంచిర్యాల నుంచి వేలాల వరకు 35 బస్సులు 375 ట్రిప్పులు ఆసిఫాబాద్ నుంచి 15 బస్సులు ఒక్క 180 ట్రిప్పులు బుగ్గ, నంబాల, వాంకిడి, ఈ సుగావ్ ల నుంచి మొత్తం 93 బస్సులు ఎనిమిది వందల 33 ట్రిప్పులు నడుస్తాయని తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులకు సాధారణ చార్జీలపై 50% అదనంగా చార్జి తీసుకోబడుతుందని, మహిళలకు మాత్రం ఎప్పటి మాదిరిగానే మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని అన్నారు. ఎందుకు ఈ సౌకర్యాన్ని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భక్తు లందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శివరాత్రికి ప్రత్యేక బస్సులు



**మంచిర్యాల, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
మహాశివరాత్రిని పురస్కరించుకుని శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడిపించేందుకు ఆర్టీసీ సిద్ధమైంది. జిల్లా కేంద్రం మంచి ర్యాల డిపో నుంచి ఆయా క్షేత్రాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం బస్సులు నడిపించనుంది. వేలాల మల్లన్న జాతరతోపాటు కాళేశ్వరానికి ఈ నెల 25 నుంచి 27 వరకు బస్సులు నడిపించనుంది. వేలాలకు రోజుకు 30 బస్సుల ద్వారా ప్ర యాణికులను చేరవేయనున్నారు. నిర్దేశించిన బస్సుల్లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత ప్రయాణాన్ని అనుమతిస్తారు. వేలాల జాతరకు పలు రాష్ట్రాల నుంచి భక్తులు తరలిరానున్న నేపథ్యంలో రద్దీకి అనుగుణంగా బస్సులు నడిపించనున్నారు. శ్రీరాంపూర్, మంచిర్యాల, చెన్నూర్ బస్టేషన్ల నుంచి వేలాలకు బస్సుల రాకపోకలు సాగించేలా ఆర్టీసీ చర్యలు చేపట్టింది. బస్సుల రాకపోకల సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలిపేందుకు సిబ్బందిని అందుబాటులో ఉంచారు.

## కారును ఢీకొట్టిన లారీ

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవాపూర్ చెకోపోస్టు సమీపంలో కారును లారీ ఢీకొట్టిన ఘటనలో ఒకరికి స్వల్ప గాయాలైనట్లు ఎస్సై విష్ణువర్ధన్ తెలిపారు. హైదరాబాద్‌లోని అల్వాల్ ప్రాంతానికి చెందిన తరుణ్ బాల్‌రాజ్ సోమవారం కారులో ఆదిలాబాద్‌కు వస్తుండగా దేవాపూర్ చెక్‌పోస్టు సమీపంలో వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న తరుణ్, బాలరాజుకు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో వీరికి స్థానికంగా ఉన్న ఆస్పత్రిలో ప్రథమ చికిత్సను అందించారు. కాగా బాధితుడి ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై విష్ణువర్ధన్ తెలిపారు.

# తప్పిపోయిన బాలిక తల్లిదండ్రులకు అప్పగింత

**మంచిర్యాల, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాతో ఓ ప్రైవేటు ఆస్పత్రి వద్ద తప్పిపోయిన బాలిక(3)ను మంచిర్యాల పోలీసులు ఆరుగంటల వ్యవధిలో తల్లిదండ్రులకు అప్పగించారు. సీఐ ప్రమోదారావు తెలిపిన వివరాల మేరకు మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా అసైల్లి గ్రామానికి చెందిన జంగం సంగీత– నరేంద్రగుప్తా దంపతులకు కుమారుడు, కూతురు నయాన్ని మనోజ్ ఉన్నారు. కుమారుడి ఆరోగ్యం బాగాలేకపోవడంతో దంపతులు సోమవారం బెల్లంపల్లి చౌరస్తాలోని ఆస్పత్రికి తీసుకొచ్చారు. కుమారుడిని డాక్టర్ వద్దకు తీసుకెల్లి వచ్చేలోగా బాలిక కనిపించకుండా పోయింది. మధ్యాహ్నం ఆస్పత్రిలైన్లో ఏడుస్తూ కనిపించడంతో పోలీసులు బాలికను బాలసదన్లో 'అప్పగించారు. అనంతరం సీసీ కెమెరాల ఆధారంగా బాలిక తల్లిదండ్రులను గుర్తించి సమాచారం అందించారు. పోలీస్ స్టేషన్కు పిలిపించి అప్పగించారు.



## ఇల్లు కడతా.. నువ్వు చస్తే నీకు గోరి కడతా



### ఎంపీ నగేష్‌పై మాజీ ఎంపీ సోయం తీవ్ర వ్యాఖ్యలు

**తలమడుగు, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
'సొంత ఇల్లు లేనప్పుడు కట్టు కోవడం తప్పుకాదు. బరాబర్ ఇల్లు కట్టుకుంటా.. నువ్వు చస్తే నీకు కూడా గోరి కట్టిస్తా' అంటూ ఎంపీ నగేష్‌పై మాజీ ఎంపీ సోయం బాపూ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం సాయిలింగ్, కుచులాపూర్ గ్రా మాల్లో సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సోయం మాట్లాడారు. కేంద్రంలో పదేళ్లుగా బీజేపీ, రాష్ట్రంలో పదే ళ్లుగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నా ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ఎంపీ ఎంపీ నగేష్ మతి భ్రమించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తాను ఎంపీ నిధులతో ఇల్లు కట్టానని ఆరోపిం చడం సరికాదని, ప్రభుత్వ నిధులకు రికార్డులుంటాయని ఆయనకు తెలియదా? అని ప్రశ్నించారు. నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది హెచ్చరించారు.

## కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలి




**కుభీర్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
కుబీర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సోమవారం విద్యార్థులకు వీడ్కోలు సమావే శాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూని యర్ కళాశాల ప్రిన్సిపాల్ సునీల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నతంగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. ఈ ప్రభుత్వ కళాశాలలో చదివే ఉన్నత ఉద్యోగాలు సాధించిన వారిని ఆదర్శంగా తీసు కోవాలన్నారు. కళాశాల కోసం స్థలాన్ని విరాళంగా ఇచ్చిన భూ దాత దొంతుల లింగన్నను సన్మానించారు. నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకు న్నాయి. కళాశాల బృందం విజయ్ భాస్కర్ సంపత్ కుమార్, రమేష్, హనుమంతరావు శేఖర్ మహేష్ గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల రోజు సెలవు ఇవ్వాలి

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
ఎమ్మెల్సీ ఎన్నికల రోజు ఈ నెల 27న సింగరేణిలో వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని నాయకులు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆ యూనియన్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్రెడ్డి ఆధ్వర్యంలో జీఎం కార్యాలయంలో ఎస్ ఓ టు జీఎం యన్.సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఎన్నికల నిబంధన ప్రకారం ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు ఉద్యోగులకు సెలవు ఇవ్వాలని తెలిపారు. సింగరేణిలో అనేకమంది పట్టభద్రులు ఉన్నారని, వారు ఓటు హక్కు వినియోగించుకోవడానికి సెలవు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచీ కార్యదర్శి రాగం రాజేందర్, బీజే పీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి మొగిలి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు సత్రం రమేశ్, నాయకులు కట్కూరి సతీశ్, కాంపెల్లి తిరుపతి, కిషన్, సతీశ్, తిరుపతి పాల్గొన్నారు.

## 'పది' పరీక్షలకు సన్నద్ధం కావాలి

### అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం పరీక్ష కేంద్రాల పర్యవేక్షకులతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించే పదో తరగతి వార్షిక పరీక్షలకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, విద్యుత్ సౌకర్యం, వైద్య సిబ్బంది, ఇతర వసతులు కల్పించాలన్నారు. పరీక్షల నిర్వహణ కోసం 36 కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేవిధంగా ముఖ్య పర్యవేక్షకులు, శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో సమాధాన పత్రాల సీలింగ్ పూర్తిచేయాలన్నారు. సమావేశంలో పరీక్షల నిర్వహణ అధికారి ఉదయా బాబు పాల్గొన్నారు.

## ఓటర్ స్లిప్పులు పంపిణీ

**జన్నారం, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని అన్ని పట్టభద్రులకు మండల అధికారులు ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం మండలంలోని తిమ్మాపూర్ కమాన్ పల్లి, దేవునిగూడా గ్రామాల్లో ఉన్న పట్టభద్రులకు మండల ఆర్ఐ భానుచందర్, తిమ్మాపూర్‌లో వీఎల్‌వో చిందం శ్రీనివాస్ ఓటర్ స్లిప్పులు పంపిణీ చేశారు. 27న జరిగే పోలింగ్లో పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.



## 'పది' పరీక్షలకు సన్నద్ధం

### ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా



**ఇచ్చోడ, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
పదోతరగతి విద్యార్థులను వార్షిక పరీక్షల కోసం ప్రత్యేక ప్రణాళికతో సన్నద్ధం చేయాలని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా సూచించారు. మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలను సోమవారం తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరుశాతంతో పాటు పలు రికార్డులు తనిఖీ చేశారు. పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. పదోతరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా దృష్టి సారించాలన్నారు. ప్రత్యేక తరగతులతో పాటు స్టడీ అవర్స్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పీవో వెంట వార్డెన్ హరీశ్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

## వృద్ధురాలిపై తేనెటీగల దాడి

**దిలావర్‌పూర్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
మండలంలోని సాంగ్వి గ్రామానికి చెందిన వృద్ధురాలు లస్మబాయి సోమవారం వైద్యంకోసం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చింది. మందులు తీసుకుని ఇంటికి వెళ్తున్న క్రమంలో ఆస్పత్రి ఆవరణలో చెట్టుపై ఉన్న తేనెటీగలు ఒక్కసారిగా దాడి చేశాయి. దీంతో, వృద్ధురాలు లబోదిబో మంటూ కొంతదూరం పరిగెత్తింది. గమనించిన స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో నిర్మల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## పుస్తెలతాడు దొంగ అరెస్ట్

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
మహిళ మెడలో నుంచి పుస్తెల తాడు అపహరించిన ఆదిలాబాద్ పట్టణంలోని గాంధీనగర్కు చెందిన రమేశ్‌ను అరెస్టు చేసినట్లు టూటౌన్ సీఐ కరుణాకర్ రావు తెలిపారు. సోమవారం పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆదిలాబాద్ పట్టణంలోని భాగ్యనగర్‌కు చెందిన చెట్లవార్ మౌనిక ఈనెల 22న శనివారం తన కుమార్తెను ఇంటికి తీసుకెళ్లేందుకు మధ్యాహ్న సమయంలో పాఠశాలకు వెళ్లింది. తాటిగూడలోని శిశు మందిర్ గేటు తీసేందుకు ప్రయత్నించగా ఆమెకు సహాయం చేస్తున్నట్లుగా నటించిన రమేశ్ ఆమె మెడలో నుంచి రెండు తులాల పుస్తెల తాడు లాక్కొని పరారయ్యాడు. సోమవారం నెహ్రూ చౌక్‌లో వాహనాలు తనిఖీ చేస్తుండగా నిందితుడిని గుర్తించి అతని వద్ద నుంచి 54 గుండ్లు, రెండు పుస్తెలు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఎస్సై విష్ణు ప్రకాశ్, పోలీసులు గోపాల్, ప్రవీణ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# యువతి బలవన్మరణం

**రెబ్బెన, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై డి. చంద్రశేఖర్ తెలిపిన వివరాల మేరకు మండలం లోని రేకులగూడకు చెందిన చింతకుంట్ల పోశంకు నలుగురు కూతుర్లు, కుమారుడు సంతానం. పెద్ద కుమార్తె సంధ్య (22) కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తోంది. అయితే ఆమె అనారోగ్యంతో బాధపడుతోంది. ఇదే సమస్యతో తీవ్ర మనోవేదనకు గురైన ఆదివారం రాత్రి పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు రెబ్బెన పీహెచ్సీకి తరలించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతురాలి తండ్రి పోషం ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# బీసీలకే మద్దతు ఇవ్వాలి

### బీసీ సంక్షేమ సంఘం
### జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకే పట్టభద్రులు, ఉపాధ్యాయులు మద్దతివ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ ఆయన సోమవారం జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల తరపున గతంలో ఏ సీఎం ప్రచారం చేపట్టలేదన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి మా త్రం ఆయా ప్రాంతాల్లో ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ అభ్యర్థులు ఓటమి చెందినా తమ పార్టీకి ఒరిగేదేమీ లేదంటూ సీఎం పేర్కొనడం ఎన్నికల ముందే ఓటమిని అంగీకరించడమే అవుతుందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు ఎమ్మెల్సీ టికెట్లను బీసీలకు కాకుండా రెడ్డి సామాజిక వర్గానికే కేటాయించాయన్నారు. ఈ క్రమంలో పలువురు బీసీ అభ్యర్థులు ఇండిపెండెంట్‌గా బరిలో నిలిచారన్నారు. వారిని ఆదరించాలని కోరారు. ఈ నెల 27న నిర్వహించనున్న ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. సమావేశంలో సంఘం యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్, సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దత్తు, శ్రీని వాస్, ఉపాధ్యక్షుడు అశోక్, గౌరవ అధ్యక్షుడు నర్సాగౌడ్ తదితరులున్నారు.

## అనుమానాస్పదంగా
# యువకుడు మృతి

**ఇచ్చోడ, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
అనుమానాస్పదంగా యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన బెక్కం రాకేష్ (29) వ్యవసాయ కూలీగా పని చేస్తున్నాడు. గత శుక్రవారం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. సోమవారం లింగాపూర్-గుడిహత్నూర్ వెళ్లే దా రిలో సింధే రాజుకు చెందిన చేనులో కుళ్లిన స్థితిలో మృతదేహం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మొక్కజొన్న చేనుకు అమర్చిన సోలార్ విద్యుత్ తీగలు తగిలి మృతి చెందాడని, కంచె ఏర్పాటు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ భీమేష్ తెలిపారు.

# ఇంటర్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను అధికారులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం లోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన " సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ "జిల్లా బ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్‌సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, అదనపు ఎస్. పి. ప్రభాకర్ రావు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణపై రెవెన్యూ, పోలీస్, వైద్య, ఆర్. టి.సి., తపాలా శాఖల అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న ఇంటర్ వార్షిక పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. మార్చి 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయని, ఇందు కొరకు జిల్లాలో 19 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రథమ, ద్వితీయ సంవత్సరాలు కలిపి మొత్తం దాదాపు 10 వేల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం ప్రతి పరీక్షా కేంద్రంలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రంలో ఫర్నిచర్, పరీక్ష జరుగు సమయంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా, త్రాగునీరు అందించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్యఅధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఆర్టీసీ అధికారులు విద్యార్థుల సౌకర్యం కోసం



సమయానుసారంగా బస్సులు నడిపించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల ముఖ్య పర్యవేక్షకులు ఇన్విజిలేటర్లకు తగు శిక్షణ ఇవ్వాలని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు సమీపంలోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రశ్న పత్రాలు, జవాబు పత్రాలను బందోబస్తు మధ్య పరీక్ష కేంద్రాలకు తరలించాలని, పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలన్నారు.

# జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక



**ఇచ్చోడ, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రానికి చెందిన క్రీడాకారిణి ఓరగంటి అఖిల సీనియర్ సాఫ్ట్‌బాల్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గస్కంటి గంగాధర్ తెలిపారు. ఈ నెల 2 నుంచి 3 వరకు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మినీ స్టేడియంలో నిర్వహించిన 11వ సీనియర్ సాఫ్ట్ బాల్ మహిళ, పురుషుల ఛాంపియన్ షిప్ రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆదిలాబాద్ జిల్లా తరపున ఆడి బెస్ట్ ఆల్ రౌండర్ నిలిచినట్లు పేర్కొన్నారు. మహారాష్ట్రలోని అమరావతి నగరంలో ఈనెల 22 నుంచి 26 వరకు జరిగే 46వ సాఫ్ట్‌బాల్ జాతీయ స్థాయి పోటీలో ఆడనున్నట్లు తెలిపారు. సోమవారం జిల్లా అసోసి యేషన్ సభ్యులు జ్యోతిరామ్, పీడీఅఖిల్, నాగరాజ్, శ్యామ్, మోహన్, తిరుపతి, గౌతమ్ అభినందించారు.

# శివరాత్రికి ముస్తాబవుతున్న శ్రీ రాజరాజేశ్వర ఆలయం



**కుభీర్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
ప్రతి ఏడాదిలో నిర్వహించే శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో ఆలయ కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆలయనికి రంగులు వేసి ముస్తాబు చేశారు. కుభీర్ మండలంలోని పార్డి (బి) గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర మందిరమంలో ప్రతి ఏడాది నిర్వహించే శివరాత్రికి ఆలయన్ని ముస్తబు చేస్తున్నారు. దీంతో ఈ వేడుకలు ఐదు రోజుల పాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు మోహన్ తెలిపారు. దింతో 26న తేదీ నుంచి జాతర 27న ఉదయం శ్రీరాజరాజేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి అదే రాత్రి 12 గంటలకు శివ పార్వతుల పెండ్లి అంగ రంగా వైభోగంగా జర్పించడం జరుగుతుంది. 28న భక్తులు అభిషేకలు, అర్చనలు మార్చి 1వ తేదీన రాజరాజేశ్వరునికి సాయంత్రం గ్రామంలో ఉన్న ప్రతి ఇంటి నుంచి అంబలి నైవేద్యం నెత్తిన పెట్టుకొని ఆలయం చుట్టూ ప్రదక్షణాలు చేయడం జరుగుతుంది. 2న మధ్యాహ్నం ఒంటి గంటకు కుస్తీ పోటీలు నిర్వహించి అదే రాత్రి 12 గంటలకు శివ పార్వతుల నాగవెల్లి కార్యక్రమాలు జరిపిన తరవాత జాతర కార్యక్రమాలు ముగియడం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షులు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ముక్యంగా గ్రామంలో పురాతన కాలం నుంచి వస్తున్నా ఆచారం గ్రామంలో రాజరాజేశ్వరుని కల్యాణం జరిగిన తరవాతే గ్రామంలో ఏదైనా శుభాకార్యాలు నిర్వహిస్తారు.

## ప్రేమించిన అమ్మాయితో వెంటనే పెళ్లి చేయాలని
# బాలిక తండ్రిని పొడిచిన బాలుడు

**నిర్మల్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
మైనారిటీ తీరని అమ్మాయితో వెంటనే పెళ్లి చేయాలని ఓ బాలుడు బీభత్సం సృష్టించాడు. అమ్మాయి ఇంటి ఎదుట నానా హంగామా చేశాడు. అయినా అటు ప్రేమించిన అమ్మాయి, ఇటు ఆమె తండ్రి పెళ్లికి నిరాకరించడంతో హత్యాయత్నం చేశాడు. బాలిక తండ్రిపై కత్తెరతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఆదివారం అర్ధరాత్రి నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన 16 ఏళ్ల బాలుడు పట్టణంలో తాపీ పనులు చేసుంటున్నాడు. అతడు నివాసం ఉండే వీధిలోనే ఉంటున్న 16 ఏళ్ల బాలికతో ప్రేమలో పడ్డాడు. ఈ క్రమంలో తనను పెళ్లి చేసుకోవాలని ఆ బాలికను కోరాడు. దానికి ఆమె నిరాకరించడంతో నేరుగా ఆదివారం బాలిక ఇంటికి వెళ్లిన అబ్బాయి.. ఆమె తండ్రితో పెళ్లి చేయాలని గొడవకు దిగాడు. అయితే ఇద్దరికీ మైనారిటీ తీరలేదని మరో నాలుగేళు ఆగితే పెళ్లి చేస్తామని ఎంత నచ్చజెప్పినా బాలుడు ఆగలేదు. వెంటనే తమ ఇద్దరికీ వివాహం చేయాలని పట్టుబట్టాడు. అయినా అమ్మాయి తండ్రి ఒప్పుకోకపోవడంతో ఇంటి ముందు రచ్చరచ్చ చేశాడు. పెళ్లి వయసు వచ్చాకమాట్లాడుకుందాం అని బాలిక తండ్రి చెప్పినా పట్టించుకోలేదు. ఇప్పుడు వివాహం చేయకపోతే ప్రియురాలు తనకు దక్కదని భావించిన బాలుడు అదే కోపంలో తన స్నేహితుడైన వైఎస్సార్ కాలనీకి చెందిన తౌసిఫ్ ఉల్లా (20)తో కలిసి అర్ధరాత్రి బాలిక ఇంటికి వచ్చి ఆమె తండ్రిపై కత్తెరతో పొడిచి దాడి చేశాడు. ఈ ఊహించని ఘటనలో బాలిక తండ్రి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు రావడంతో తౌసిఫ్ ఉల్లా సహా బాలుడు పరారీ అయ్యాడు. కుటుంబ సభ్యులు వెంటనే బాలిక తండ్రిని నిజామాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. ఈ ఘటనపై ఫిర్యాదు అందిందని నిర్మల్ సబ్ డివిజన్ ఏఎస్పీ రాజేశ్ మీనా తెలిపారు. పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు. దాడికి పాల్పడిన ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నట్టు చెప్పారు.

# బాలల హక్కులు కాపాడదాం

### ఆపరేషన్ స్మైల్ 11వ విడతలో 66 మంది
### బాల కార్మికులకు విముక్తి - ఎస్పీ జానకీ షర్మిల



**నిర్మల్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ కృషి చేయాలని ఎస్పీ జానకీ షర్మిల సూచించారు. జిల్లాలో ఆపరేషన్ స్మైల్ 11వ విడతలో భాగంగా 66 మంది బాల కార్మికులకు విముక్తి కల్పించినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన పోలీస్ కార్యాలయంలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు సోమవారం ప్రశంసాపత్రాలు అందించారు. జిల్లా వ్యాప్తంగా 66 మంది బాల కార్మికులను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చామని తెలిపా రు. అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ విజయవంతం అయిందన్నారు. ఆపరేషన్ స్మైల్ విజయవంతానికి జిల్లాలో 5 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 30 మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలి పారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఉపేంద్రారెడ్డి, రాజేశ్మీనా, సీడీపీవో నాగలక్ష్మి, సీడబ్ల్యూసీ చైర్మన్ వహీద్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజలింగు, డీసీపీవో మురళి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి విస్తరణకు కృషి

### ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక ప్రసాద్

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తితో పాటు ఇతర రంగాల్లో విస్తరించడానికి తమ యూనియన్ కృషి చేస్తుందని ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బీ జనక్అప్రసాద్ తెలిపారు. సోమవారం నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంస్థ ఇప్పటి వరకు బొగ్గు ఉత్పత్తిలో రాణిస్తుందని, ఇక సోలార్ మెటల్ మైనింగ్, ఇథనాల్ రంగాల్లో విస్తరించనుందన్నారు. ఈ మేరకు తమ యూని యన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పెద్దలను కలిసి సింగరేణి విస్తరణపై చర్చించి పలు సూచనలు సలహాలు చేశామన్నారు. సింగరేణిలో కార్మికుల సొంతింటి కల నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన నరేందర్ రెడ్డికి ఓటేసి గెలిపించాలన్నారు. సమావేశంలో యూని యన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్రావు, కేంద్ర ఉపాధ్యక్షుడు గరిగే స్వామి, ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్ రెడ్డి, మైనింగ్ స్టాఫ్ ఇన్చార్జి తిరుపతిరాజు, నాయకులు మహేందర్రెడ్డి, సదానందం, బొడ్డు ప్రభాకర్, భీమ్ రవి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

- సేవాలాల్ జీవితచరిత్ర ఆచరణీయం
- ఆదిలాబాద్ కలెక్టర్ రాజార్షి షా
- సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో బంజారా సమాజం స్వయంకృషితో రాణిస్తుండడం ప్రశం సనీయం
- ఆదిలాబాద్ ఎంపీ నగేష్
- లంబాడి సంస్కృతి ప్రకారం బోగ్ బండార్
- సంప్రదాయ దుస్తులు ధరించి నృత్యాలు చేసిన కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా
- పాల్గొన్న ఎమ్మెల్యేలు శంకర్, అనిల్ జాదవ్



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
సేవాలాల్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి ఆచరణీయమనే జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. సోమవారం రాంలీలా మైదానంలో సంతు శ్రీశ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతిని అధికారికంగా నిర్వహించారు. కుష్బూ గుప్త తో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సేవలల్ చిత్రపటానికి పూజలు చేశారు. అంతకు ముందు లంబాడి సంస్కృతి ప్రకారం బోగ్ బండార్ నిర్వహించారు. కాగా మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకోగా, వారితో కలిసి ఐటీడీఏ పీఓ జిల్లా కలెక్టర్ సంప్రదాయ దుస్తులు ధరించి వారు నృత్యాలు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజార్షి షా.. మాట్లాడుతూ సమాజంలో ప్రతి మనిషి సమానమని ఎన్నో ఏళ్ల క్రితమే సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ తెలియ జేశారన్నారు. అందరినీ అందరినీ అక్కున చేర్చుకున్న మహనీయుడుగా కొనియాడారు. ఆయన జీవిత చరిత్రను నేటి తరం వారు సైతం తెలుసుకుంటూ కమ్యూనిటీకి సంబంధం లేకుండా సేవ చేస్తే సమాజంలో ఉన్న కష్టాలు తొలుగుతాయన్నారు. ఆయన చూపిన మార్గం ద్వారా రాజ్యాంగంలో పలు ఆర్టికల్స్ ఉన్నాయని, స్వాతంత్రం కూడా అహింస మార్గం ద్వారానే సిద్ధించిందని తెలియజేశారు. సేవాలాల్ సూక్తులను కేవలం లంబాడీలే కాకుండా అన్ని వర్గాల వారు ఆచరించాలని ఆయన కోరారు. ఆదిలాబాద్ ఎంపీ జి నగేష్ మాట్లాడుతూ సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో బంజారా సమాజం స్వయంకృషితో రాణిస్తుండడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. పట్టుదల, కష్టపడే తత్వం వంటి అంశాలను సంత్ సేవాలాల్ మహారాజ్ నుంచి స్ఫూర్తిగా తీసుకొని, అనుకున్న లక్ష్యాన్ని ఛేదించే వరకు అలుపెరుగక ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. లక్ష్య సాధనలో అవంతరాలు సహజమని, ఆత్మస్థైర్యంతో అధిగమించినప్పుడే గమ్యాన్ని చేరుకోవచ్చని తెలియజేశారు. మహనీయుని ఆదర్శంగా తీసుకొని, బంజారా సమాజం అనతి కాలంలోనే మంచి పురోభివృద్ధిని సాధించడం హర్షనీయమని పేర్కొన్నారు. బంజారా కులస్తుల సమస్యలను పరిష్కరించేలా తన వంతుగా కృషి చేస్తానని తెలియజేశారు. అంతకు ముందు సేవాలాల్ జయంతి ఉత్సవాలు ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, అనిల్ జాదవ్, మాజీ మంత్రి జోగు రామన్న, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ అధ్యక్షుడు అమర్ సింగ్ తిలావత్ తో కలిసి ఎంపి సేవాలాల్ చిత్రపటానికి పూజలు నిర్వహించారు.






## రాత్రి వేళ ఆ వాహనాలను అనుమతించకండి

### అధికారులకు అటవీశాఖ మంత్రి సురేఖ ఆదేశం



**మంచిర్యాల, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో సచివాలయంలో రాష్ట్ర వన్య ప్రాణుల సంరక్షణ బోర్డు 8వ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ అటవీ ప్రాంతాల్లో నిర్మించాలని ప్రతిపాదించిన నాలుగు మొబైల్ టవర్లు, ఇతర ప్రతిపాదనలకు మంత్రి సానుకూలంగా స్పందించారు. కవాల్ టైగర్ రిజర్వు యొక్క బఫర్ ఏరియాలో పంచాయతీ రోడ్ల నిర్మాణం కోసం సవరించిన ప్రతిపాదనలు ఆమోదం తెలిపారు. బీఎస్ఎన్ఎల్ 4జీ మొబైల్ సెల్ ఫోన్ టవర్లు అంశంలో ఈ ఐదు ప్రతిపాదనపై ఈ సమావేశంలో కీలకంగా చర్చించారు. గిరిజనుల తరలింపు ఎలా చేస్తున్నారో ఈ సందర్భంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. వారిని వేరే ప్రాంతాలకు తరలిస్తే.. 1/70 కింద కలిగే ప్రయోజిత ప్రాంతాలకు తరలిస్తున్నారా? లేదా? అని ప్రశ్నించారు. సంబంధిత చట్ట ప్రయోజిత ప్రాంతంలోకే తరలిస్తున్నట్టు అధికారులు వివరించారు. అటవీ ప్రాంతాల్లో వన్య ప్రాణాలను రక్షించే విధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రాత్రిపూట హెవీ వెహికిల్స్‌ను అటవీ రోడ్ల నుంచి అనుమతి ఇవ్వొద్దని సూచించారు. నియమ నిబంధనలు అధ్యయనం చేసి, వాహనాల రాకపోకల సమాయపాలనపై నిబంధలు అవసరం అయితే సవరించాలని సలహా ఇచ్చారు.

## పది,ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు




### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఇంటర్మీడియట్, పదవ తరగతి బోర్డు పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం బోర్డు పరీక్షల నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మొత్తం జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో కలుపుకొని 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 6571 మంది ప్రథమ సంవత్సరం, 6562 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, మొత్తం 13133 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు. మార్చి5 నుంచి 20 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పదో తరగతి పరీక్షలపై కలెక్టర్ సమీక్షిస్తూ, జిల్లాలో మొత్తం 47 పరీక్ష కేంద్రాలలో 9129 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పదో తరగతి పరీక్షలు మార్చి 21వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్నాయన్నారు. ఇప్పటివరకు జిల్లాకు చేరుకున్న పరీక్షల సామాగ్రికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష, జవాబు పత్రాల తరలింపు సమయంలో తగిన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు జిల్లాకు చేరుకున్న పరీక్షల సామాగ్రిని నిర్దేశిత ప్రదేశాలను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలను నిర్వహించాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో త్రాగునీరు, వైద్య సిబ్బంది, ఓఆర్ఎస్ పొట్లాలు, ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష జరుగుతున్నంతసేపు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా పరీక్షల సమయానికి తగ్గట్లుగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో భాగస్వామ్యం అయ్యే అధికారులందరికీ శిక్షణను ఇవ్వాలని తెలిపారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పరుశురాం, డిఈఓ పి. రామారావు, డిఎంహెచ్ఓ రాజేందర్, విద్యుత్ అధికారి వెంకటేశ్వర్లు అధికారులు, పాల్గొన్నారు.



## రూ.18 లక్షలు సీజ్

**సోన్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
సరైన పత్రాలు లేని రూ.18 లక్షలు సీజ్ చేసినట్లు ఏఎస్పీ రాజేశ్‌మీనా తెలిపారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నందిపేట మండలానికి చెందిన బొమ్మకంటి రాజేశ్వర్ గౌడ్ నిర్మల్ నుంచి ఆర్మూర్ వైపు కారులో వెళ్తుండగా గంజాల్ టోల్ ప్లాజా వద్ద తనిఖీ చేయగా రూ.18 లక్షలు పట్టుకున్నట్లు తెలిపారు. సరైన పత్రాలు లేకపోవడంతో నగదు సీజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నగదును కలెక్టరేట్ ఎన్నికల అధికారులకు అందజేసినట్లు తెలిపారు. సమావేశంలో సీఐ నవీన్ కుమార్, ఎస్సై గోపి, హెడాకానిస్టేబుల్ శంకర్ తదితరులుపాల్గొన్నారు.

## కుమ్రం భీం మనువడు సోనేరావు కూతురి వివాహానికి హాజరైన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**జైనూర్, ఫిబ్రవరి 24 (ప్రభాత సమాచారం)**
కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ) మండలంలోని పంగిడి గ్రామంలో సోమవారం జరిగిన కుమ్రం భీం మనువడు కుమ్రం సోనేరావు కూతురు వనిత వివాహానికి ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధు- వరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ఆసిఫాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.